




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 5 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 46 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ఎల్ఆర్ఎస్ గడువు మరోసారి పెంపు



# భూభారతి రైతులకు రక్షణ కవచం

### నేటి నుంచి మరో 28 మండలాల్లో అమలు

### కలెక్టర్లు రైతుల సందేహాలను నివృత్తి చేయాలి: పొంగులేటి

**హైదరాబాద్, మే 4 (అక్షరం న్యూస్):** తెలంగాణ భూపరిపాలనలో నూతన అ?ధ్యాయానికి నాంది పలికిన భూభారతి చట్టం రైతులకు రక్షణ కవచమని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత నెల 17 నుంచి 30 వరకు 4 జిల్లాల్లోని 4 మండలాల్లో భూభారతిని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని తెలిపారు. సోమవారం నుంచి 20 వరకు జిల్లాకొక మండలం చొప్పున మిగతా 28 మండలాల్లోనూ ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజాకోణంలో తీసుకొచ్చిన ఈ భూభారతి చట్టంపై అవగాహన కల్పించడంతో పాటు భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటి పరిష్కారమే సదస్సుల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కలెక్టర్లు జిల్లాల్లో రెవెన్యూ సదస్సులకు హాజరై అక్కడ రైతులు, ప్రజల సందేహాలను నివృత్తి చేసి సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు. రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే



## ఆర్టీసీ కార్మికులతో

# చర్చలకు రెడీ

### మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ : ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగించేందుకు కార్మికులు రెడీ అయ్యారు. ఈ నెల 07 నుంచి సమ్మెకు దిగనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ కార్మికులతో చర్చలకు సిద్ధం అని తెలిపారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్టాండు పరిసరాలను సందర్శించి, ప్రయాణికులతో ముచ్చటించారుఅనంతరం ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలు ప్రభుత్వం ద్రుష్టిలో ఉన్నాయని సమస్యల పరిష్కారం కోసం చొరవ



# నేటి నుంచి 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'

### వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, మే 4 (అక్షరం న్యూస్):** రాష్ట్ర రైతాంగానికి సాగు సంబంధిత అంశాలపై అవగాహన కల్పనకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలతో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే నూతన కార్యక్రమం ప్రారంభించనున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 5 నుంచి జూన్ 13 వరకు సుమారు 1200 గ్రామాలలో నిర్వహిస్తామన్నారు. సుమారు 200లకు పైగా శాస్త్రవేత్తలతో బృందాలను ఏర్పాటు చేశామన్నారు. దక్షిణ తెలంగాణ మండలాల్లో సుమారు 100 బృందాలు, ఉత్తర, మధ్య తెలంగాణ మండలాల్లో



## మేజర్ ప్రాజెక్టులలో పూడిక తీత

# పనులకు శ్రీకారం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కోదాడ :రాష్ట్ర వ్యాప్తంగా మేజర్ ప్రాజెక్టులలో పూడిక తీత పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.నీటి సామర్థ్యం పెంచేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమానికి అంకురార్పణ చుట్టిందని ఆయన వెల్లడించారు. జాతీయ కార్యక్రమంగా పూడిక తీత పనులు మొదలు పెట్టనున్నట్లు ఆయన తెలిపారు

కోదాడ నియోజకవర్గ కేంద్రంలోనీ స్థానిక శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ క్యాంప్ కార్యాలయంలో ఆయన నీటిపారుదల శాఖాధికారులతో నేడు ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ తేజ నందలాల్ పవార్, నీటిపారుదల శాఖా సి.ఇ రమేశ్ బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాగార్జునసాగర్,శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో మట్టి,ఇసుక పేరుకు పోవడంతో నీటి సామర్థ్యం తగ్గి పోయిందన్నారు.ఆరు దశాబ్దాలుగా పూడిక



## పహల్గాం ఉగ్రదాడి పాక్-చైనాల

# ఉమ్మడి కుట్ర


బహుళజాతి కంపెనీలు చైనా నుంచి
భారత్‌కు తరలిపోకుండా అడ్డుకునేందుకే దాడి
యుద్ధం మొదలైతే భారత్‌కు కంపెనీలు పోవని యోచన
పాక్ రిటైర్డ్ ఆర్మీ మేజర్ అదిల్ రజా సంచలన ఆరోపణ



## వదిలిపెట్టం.. ప్రజాభీష్టమే

# నెరవేరుతుంది

### దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ: భారత్‌పై దాడికి తెగించిన వారికి గట్టి సమాధానం ఇచ్చే బాధ్యత దేశ రక్షణ శాఖ మంత్రిగా తనకుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈనెల 22న తేదీన జమ్మూకశ్మీర్‌లో 26 మంది టూరిస్టులను ఉగ్రవాదులు అత్యంక కిరాతకంగా మట్టుబెట్టిన నేపథ్యంలో రక్షణ శాఖ మంత్రి తాజా వ్యాఖ్యలు చేశారు. ఆదివారంనాడిక్కడ జరిగిన సంస్కృతి జాగరణ్ మహోత్సవ్‌లో ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి

# అకాల వర్షం.. తీరని నష్టం

పలు జిల్లాల్లో వాన, ఈదురుగాలుల బీభత్సం
కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యం
కూలిన చెట్లు, స్తంభాలు.. నేలరాలిన మామిడి
సిద్దిపేటలో టోల్‌ప్లాజా పైకప్పు రేకులు కూలి
కౌంటర్లు ధ్వంసం.. గంటపైగా ట్రాఫిక్ జామ్



# మేజర్ ప్రాజెక్టులలో పూడిక తీత పనులకు శ్రీకారం

తీత పనులు చేపట్టక పోవడంతో నీటి లభ్యత తగ్గి పోయి టెల్ ఎండ్ భూములకు సరిపడా నీరు అందడం లేదన్నారుఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న సీతారాం సాగర్ ప్రాజెక్టుకు 67 టి.యం.సి ల గోదావరి జలాల నీటి కేటాయింపును కాంగ్రెస్ ప్రభుత్వం సాదించిందన్నారు.

కునేరు నుండి పాలేరు రిజర్వాయర్ కు వరద కాలువ ద్వారా పది టి.యం.సి ల నీటిని తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.తద్వరా పాలేరు వద్ద ఎత్తిపోతల పధకం నిర్మించి కోదాడ నియోజకవర్గ పరిధిలోని మోతె మండలానికి నీరు అందించ నున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

కళ్యాణాలక్ష్మి/షాధి ముబారక్ చెక్కుల పంపిణీ

కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో జరుగుతున్న అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు విధిగా భాగస్వామ్యం కావాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.హుజుర్నగర్, కోదాడ నియోజకవర్గాలకు చెందిన ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.తన జీవితాన్ని ప్రజా జీవితానికి అంకితం చేసి నిబద్ధత, నిజాయితీతో పారదర్శకంగా ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పదుతున్నానని ఆయన అన్నారు.

హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని 231 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ/షాధి ముబారక్ పధకంలో భాగంగా రెండు కోట్ల ముప్పయి లక్షల రూపాయల చెక్ లను ఆయన లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూమహిళల జీవితాలలో వెలుగులు నింపడం ప్రభుత్వ సంకల్పమని ఆయన పేర్కొన్నారు.మహిళలను సుసంపన్నం చేసేందుకే వడ్డీలేని రుణాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంత విద్యార్థి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు వీలుగా ఇక్కడ ఐ.టి.ఐ తో పాటు అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ ను నెలకొల్పినట్లు ఆయన వివరించారు.

# అకాల వర్షం.. తీరని నష్టం

రాష్ట్రంలో విభిన్న వాతావరణం కొనసాగుతోంది. ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు దంచికొట్టగా.. కొన్ని జిల్లాల్లో మధ్యాహ్నం తర్వాత వర్షం బీభత్సం సృష్టించింది. ఉరుములు, మెరుపులకు తోడు ఈదురుగాలులతో కురిసిన అకాల వర్షం అన్నదాతలకు తీరని నష్టాన్ని మిగిల్చింది. పలు జిల్లాల్లో పంట నష్టం వాటిల్లగా రహదారులపైన, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఆరబోసిన ధాన్యం తడిచిపోయింది. కొన్ని ప్రాంతాల్లో రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, కరీంనగర్, జగిత్యాల తదితర జిల్లాల రైతులను అకాల వర్షం దెబ్బ తీసింది. సిద్దిపేట జిల్లాలో ఆదివారం సాయంత్రం గంటన్నరకు పైగా కురిసిన వర్షానికి మార్కెట్ యార్డులోని ధాన్యం నీళ్లలో కొట్టుకుపోయింది. జిల్లాలోని చిన్నకోడూర్ మండలంలో పిడుగుపాటుకు రెండు ఎద్దులు మరణించాయి. అలాగే, సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ శివారులో ఉన్న టోల్‌ప్లాజా పైకప్పు రేకులు ఈదురుగాలుల దెబ్బకు కూలి నాలుగు కౌంటర్లు ధ్వంసమయ్యాయి.

దీంతో దాదాపు గంటసేపు వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లోని పలు మండలాల్లో వడగండ్ల వాన కురిసింది. మెదక్ జిల్లాలోని చేగుం ట, నిజాంపేట, రామాయం పేట, అల్లాదుర్గం మండలాల్లో మామిడి కాయలు నేలరాలగా, కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిచింది. కామారెడ్డి జిల్లాలో భారీ వర్షానికి దోమకొండ, బీబీపేట, నిజాంసాగర్, ఎల్లారెడ్డి, తాడ్వాయి, సదాశివనగర్, భిక్కనూర్, రాజంపేటలోని కల్లాల్లోని ధాన్యం తడిచిపోయింది. ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద ఆరబోసిన ధాన్యం నీళ్లపాలైంది. కామారెడ్డి జిల్లా బీబీపేట మండ లం తుజాల్‌పూర్‌లో పిడుగుపడి ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. వాన బీభత్సానికి కరీంనగర్ జిల్లా ఇందుర్తిలో ఇల్లు కూలిపోగా, గునుకులపల్లిలో మామిడి చెట్లు విరిగిపడ్డాయి. జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో కురిసిన వడగండ్ల వాన దెబ్బకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిచిపోగా, పలు గ్రామాల్లో మామిడి కాయలు నేలరాలాయి. మరోపక్క, నిజామాబాద్ జిల్లా వేంపల్లిలో ఆదివారం 45.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. కామారెడ్డి జిల్లాలో 44.7, నిర్మల్ జిల్లాలో 41.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. వడదెబ్బ వల్ల మహబూబాబాద్ జిల్లా అప్పరాజుపల్లికి చెందిన మండల సర్వయ్య(55) అనే ఉపాధి కూలి, ఖమ్మం జిల్లా ముత్తగూడెం గ్రామానికి చెందిన పాపయ్య(70) ఆదివారం ప్రాణాలు కోల్పోయారు. కాగా, రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో 4 రోజులతో పోలిస్తే ఆదివారం వాతావరణం కాస్త చల్లబడింది. హైదరాబాద్‌లో ఆదివారం 38 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదవ్వగా.. రాబోయే 3 రోజులు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత బాబా శివానంద్ కన్నుమూత..

## ప్రధాని మోదీ సంతాపం



ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, పద్మశ్రీ అవార్డు గ్రహీత బాబా శివానంద్ శనివారం రాత్రి ఆరోగ్య సమస్యల కారణంగా కన్నుమూశారు. బాబా శివానంద్ (128) కొన్ని అనారోగ్య సమస్యల కారణంగా ఏప్రిల్ 30న బీహెచ్‌యూ ఆసుపత్రిలో చేరారు. శనివారం రాత్రి ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన భౌతికకాయాన్ని కబీర్‌నగర్ కాలనీలోని ఆయన నివాసంలో అంత్యక్రియల కోసం ఉంచారు. ఆయన శిష్యుల అభిప్రాయం ప్రకారం, ఈ సాయంత్రం అంత్యక్రియలు జరగనున్నాయి. శివానంద్ బాబా మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం తెలిపారు.

ప్రధాని మోదీ సంతాపం

యోగా సాధకుడు, కాశీ నివాసి శివానంద్ బాబా జీ మరణం చాలా బాధాకరం. యోగా సాధనకు అంకితమైన ఆయన జీవితం దేశంలోని ప్రతి తరానికి స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. యోగా ద్వారా సమాజానికి సేవ చేసినందుకు ఆయనకు పద్మశ్రీ కూడా లభించింది. శివానంద్ బాబా నిష్క్రమణ కాశీ నివాసితులందరికీ ఆయన నుంచి ప్రేరణ పొందిన కోట్లాది మందికి తీరని లోటు. ఈ దుఃఖ సమయంలో నేను ఆయనకు నివాళులు అర్పిస్తున్నానని ప్రధాని మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా సంతాపం తెలియజేశారు.



పద్మశ్రీతో సత్కారం

శివానంద్ బాబా వారణాసిలోని భేలుపూర్ ప్రాంతంలోని దుర్గాకుండ్‌లో ఉన్న కబీర్ నగర్‌లో నివసించారు. ఆయన ప్రతిరోజూ కూడా క్రమం తప్పకుండా యోగా, ప్రాణాయామం చేసేవారు. ఆయన జీవితం బ్రహ్మచర్యానికి అనేక మందికి ఉదాహరణగా నిలిచింది. 2022లో అప్పటి రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ శివానంద్ బాబాను పద్మశ్రీతో సత్కరించారు. ఆ గౌరవాన్ని అందుకోవడానికి, ఆయన చెప్పులు లేకుండా రాష్ట్రపతి భవన్‌కు చేరుకున్నారు. ఆ సమయంలో ఆయన మోకాళ్లపై కూర్చుని ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ కూడా ఆయనను గౌరవించడానికి తన కుర్చీలోంచి లేచి నిలబడ్డారు. అప్పటి రాష్ట్రపతి కోవింద్ కూడా వంగి బాబాను గౌరవంగా పైకి లేపారు. శివానంద్ బాబా యోగాభ్యాసం ప్రధాని మోదీని ప్రత్యేకంగా ఆకట్టుకుంది.

బ్రిటిష్ ఇండియాలో..

శివానంద్ బాబా 1896 ఆగస్టు 8న అప్పటి బ్రిటిష్ ఇండియాలోని శ్రీహట్టి (ఇప్పుడు బంగ్లాదేశ్‌లో ఉంది)లో ఒక పేద బ్రాహ్మణ భిక్షాటన కుటుంబంలో జన్మించారు. ఆయన నాలుగు సంవత్సరాల వయసులోనే తల్లిదండ్రులు అతన్ని నవద్వీప్ నివాసి బాబా ఓంకారానంద్ గోస్వామికి అప్పగించారు. అతనికి ఆరు సంవత్సరాల వయసులో, అతని తల్లిదండ్రులు, సోదరి ఆకలితో చనిపోయారు. ఆ తరువాత, అతను తన జీవితాంతం బ్రహ్మచర్యాన్ని అనుసరించాడు. ఆ క్రమంలో తన జీవితాన్ని యోగా, తపస్సు, సేవకు అంకితం చేశారు. యోగాతో పాటు శివానంద్ బాబాకు ప్రజాస్వామ్యంపై కూడా అచంచలమైన నమ్మకం ఉంది. ఆయన ప్రతి ఎన్నికల్లో కూడా వారణాసికి వెళ్లి ఓటు వేసేవారు. ఆయన మరణం యోగా, భారతీయ సంప్రదాయంలోని ఒక ప్రత్యేకమైన యుగానికి ముగింపు పలికిందని చెప్పవచ్చు.

# పహల్గామ్ ఉగ్రదాడి.. వెలుగులోకి మరో వీడియో..

జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22 వ తేదీన ఉగ్రవాదులు మారణ హోమం సృష్టించిన సంగతి తెలిసిందే. ఎంజాయ్ చేయడానికి వచ్చిన పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులకు పాల్పడ్డాడు. ముస్లింలా కాదా తెలుసుకుని మరీ పర్యాటకుల్ని చంపేశారు. ఉగ్రవాదుల కాల్పుల్లో మొత్తం 26 మంది చనిపోయారు. వీరిలో 25 మంది ఇండియా వారు కాగా.. ఓ వ్యక్తిది నేపాల్. ఉగ్రదాడి జరిగిన గంటల్లోనే అందుకు సంబంధించిన వీడియోలు ఒక్కొక్కటిగా బయటకు వస్తూ ఉన్నాయి. కొన్ని వీడియోలు చూసే వారిని కలవరపరిచే విధంగా ఉన్నాయి.



తాజాగా, పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన రోజుకు సంబంధించిన ఓ వీడియో వెలుగులోకి వచ్చింది. ఉగ్రదాడి జరిగిన ప్రాంతానికి అతి దగ్గరలో ఉన్న మార్కెట్ ఏరియాకు సంబంధించిన వీడియో అది. ఉగ్రవాదులు కాల్పులు జరుపుతున్నారని తెలియగానే కొంతమంది మహిళలు, పిల్లలు రోడ్డుపై పరుగులు పెట్టారు. ఉగ్రదాడి గురించి తెలియని చాలా మంది ఎంతో ప్రశాంతంగా రోడ్డుపై నడుచుకుంటూ వెళు తుంటే మరికొంతమంది షాపుల దగ్గర నిల్చుని ఉన్నారు. పరిగెత్తుకుంటూ వెళ్లి పోయిన వారు ఎందుకలా చేశారో కూడా వారికి అర్థంకాలేదు.

పాక్ గుండె దడ

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాతి నుంచి భారత్ తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు పాకిస్తాన్ నాయకుల కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. భారత్ ఎప్పుడు యుద్ధానికి దిగుతుందోనని భయపడి చస్తున్నారు. కొంతమంది దేశం విడిచి వెళ్ళిపోతామంటూ బహిరంగంగానే కామెంట్లు చేస్తున్నారు. భూభాగంతో పాటు నీటిపై కూడా భారత్ సైన్యాన్ని అప్రమత్తం చేసింది. ఈ విషయం తెలియగానే పాక్ కూడా యుద్ధానికి సిద్ధమవటం మొదలెట్టింది. అయితే, భారత్ మాత్రం ఆర్థికంగా పాకిస్తాన్‌ను దెబ్బ తీయాలని చూస్తోంది. అన్ని రకాల ఎగుమతులు, దిగుమతులను పాకిస్తాన్ నుంచి ఆపేసింది.

## ఆర్టీసీ కార్మికులతో

# చర్చలకు రెడీ

తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగుతున్న సందర్భంలో ఈ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వం..ఏదైనా చర్చ ద్వారా సమస్యలు పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని..మంత్రిని ఎప్పుడైనా కలవవచ్చని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 5,6 తేదీల్లో కార్మికులు ఎప్పుడు వచ్చినా సమస్యలపై చర్చిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

ఆర్టీసీ సంస్థ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యార్థం ప్రజాపాలన పనిచేస్తుందని మంత్రి పొన్నం వివరించారు. గత పదేళ్లుగా ఆర్టీసీ వ్యవస్థ నిర్వీర్యం అయిందని అన్నారు. నేడు ఆర్టీసీ పూర్తిగా లాభాల దిశలో ఉందన్నారు. పాత అప్పులు పాత సీసీఎస్ నిధులు లాంటివి వచ్చే ప్రయత్నం జరుగుతుందన్నారు. అనంతరం ఎల్కతుర్తి బస్ స్టేషన్ వద్ద అంబేద్కర్ జంక్షన్ సుందరీకరణ పనులను పరిశీలించారు. ఎల్కతుర్తి బస్టేషన్ లో ప్రారంభించిన ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్స్ ను పరిశీలించి కార్యకర్తలు, అధికారులతో కలిసి అల్పాహారం చేశారు.

# నేటి నుంచి 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'

సుమారు 50 బృందాలు పాల్గొంటాయన్నారు.ఒక్కో బృందం రోజూవారి కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు, ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎంపిక చేసుకున్న గ్రామాల రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తారన్నారు. యూరియా వాడకం తగ్గింపు, జాగ్రత్తగా రసాయనాల వాడకం, రశీదులను భద్రపరచడం, సాగు నీటి ఆదా, పంటల మార్పిడి, చెట్లను పెంపకంపై అవగాహన కల్పిస్తారన్నారు. వీటితోపాటు రైతాంగం ఎదుర్కొంటున్న పలు సవాళ్లకు సూచనలు, సలహాలందిస్తారని తెలిపారు. రైతులు పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని, వ్యవసాయ సంబంధిత అంశాలపై అనుమానాలను శాస్త్రవేత్తల ద్వారా నివృత్తి చేసుకోవాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. సోమవారం వికారాబాద్ జిల్లాలోని ధరూర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో కలిసి మంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

## పహల్గాం ఉగ్రదాడి పాక్-చైనాల

# ఉమ్మడి కుట్ర

ఇస్లామాబాద్, మే 4: పహల్గాం ఉగ్రదాడి పాక్-చైనాల ఉమ్మడి కుట్ర అని పాక్ రిటైర్డ్ ఆర్మీ అధికారి మేజర్ అదిల్ రజా ఆరోపించారు. చైనా నుంచి కంపెనీలు భారత్‌కు తరలిపోకుండా అడ్డుకునేందుకే ఈ దాడి జరిపించాయన్నారు. అమెరికా-చైనాల మధ్య వాణిజ్య యుద్ధం వల్ల కంపెనీలు చైనాను వీడి భారత్‌కు పోతుండటమే దాడికి ప్రధాన కారణంగా ఆయన చెప్పారు. అతిపెద్ద తయారీ దారు దేశంగా ఉన్న పేరు ప్రతిష్టలు దెబ్బతింటుండటంతో కలవరపడిన చైనా.. పాక్ ఆర్మీ చీఫ్ మునీర్‌తో కలిసి ఈ దాడికి కుట్ర పన్నిందని అదిల్ రజా వెల్లడించారు. పాక్‌తో యుద్ధానికి దిగితే భారత్‌లో కల్లోలం ఏర్పడి కంపెనీలు తరలింపు యోచన విరమించుకుంటాయనేది చైనా యోచన అన్నారు.

## వదిలిపెట్టం.. ప్రజాభీష్టమే

# నెరవేరుతుంది

నరేంద్ర మోదీ వర్కింగ్ స్టయిల్, దృఢ సంకల్పం అందరికీ తెలిసిందనేనని, మోదీ నాయకత్వంలో ప్రజలు ఏదైతే కోరుకుంటున్నారో అది జరిగి తీరుతుందని పరోక్షంగా పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతిచర్యలను ప్రస్తావిస్తూ అన్నారు.

"ఒక దేశంగా మన సాహస జవాన్లు ఇండియాను భౌతికంగా కాపాడుతుండే, మన రుషులు, జ్ఞానులు ఆధ్యాత్మిక రూపంలో భారత్‌ను పరిరక్షిస్తున్నాను. ఒకవైపు మన వీర సైనికులు రణభూమిలో పోరాడుతుండే, మన రుషులు జీవన్‌భూమిపై పోరు సాగిస్తున్నారు. రక్షణ శాఖ మంత్రిగా దేశ సరిహద్దులతో పాటు మన సైనికులను కాపాడుకునే బాధ్యత నామీద ఉంది. దేశంపై దాడికి తెగించిన వారికి గట్టి బదులివ్వడం నా బాధ్యత" అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. భారతదేశం శక్తి సాయుధ బలగాలతో పాటు దేశ సంస్కృతి, ఆధ్యాత్మికతతో ముడిపడి ఉందని చెప్పారు.

## ఎల్ఆర్ఎస్ గడువు మరోసారి పెంపు

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీము (ఎల్ఆర్ఎస్) గడువు పెంపుపై కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ ఫీజుపై ఇస్తున్న 25శాతం రాయితీని మరో నెల రోజుల పాటు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పురపాలక శాఖ కార్యదర్శి టి.కె. శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు

మార్చి నెల నుంచి అమల్లో ఉన్న ఎల్ఆర్ఎస్ గడువును ఇప్పటికే ఒకసారి పెంచారు. ఏప్రిల్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. ఆ గడువు పూర్తికావడంతో.. మళ్లీ మూడురోజులు అదనంగా పెంచిన ప్రభుత్వం.. ప్రస్తుతం నెల రోజులు ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.అయితే, లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్)లో 20లక్షల మంది ఫీజు చెల్లించాల్సిన దరఖాస్తుదారులు ఉన్నారు. వారిలో ఇప్పటి వరకు 6లక్షల మంది మాత్రమే ఫీజు చెల్లించేందుకు ముందుకు రావడంతో పురపాలక శాఖ అధికారులు గడువును పెంచాలని కోరుతూ ప్రభుత్వానికి సూచనలు చేశారు. దీంతో ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు రాయితీ గడువు పెంచుతూ నిర్ణయించింది.ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన వారిలో 40శాతం మందికి అధికారులు ప్రొసీడింగ్స్ ఇచ్చారు. ఎల్ఆర్ఎస్ రాయితీపై ఇప్పటి వరకు ప్రభుత్వానికి సుమారు రూ.1900 కోట్ల ఆదాయం వచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ నెలాఖరు వరకు రాయితీ గడువు పెంపుతో ప్రభుత్వానికి మరింత ఆదాయం చేకూరే అవకాశం ఉంది



# నరేన్ ఆసుపత్రిని ప్రారంభించిన..వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 4 /వైరా (అక్షరంన్యూస్)

వైరా మండల కేంద్రం లో బ్రాహ్మణ పల్లి రోడ్ లో నూతనం గా డాక్టర్ బత్తినేని శ్రీహర్ష యండి జనరల్ మెడిసిన్ చే ఏర్పాటు చేయబడిన నరేన్ ఆసుపత్రి ని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ నరేన్ ఆసుపత్రి బీదలకు ఎల్లవేళలా అందుబాటు లో వుండాలని డాక్టర్ శ్రీ హర్ష ఉత్తమ వైద్య సేవలతో అందరి బంధువు గా ఎదగాలని ఆసుపత్రి దినదిన ప్రవర్ధమానం కావాలని కోరారు.ఈ కార్యక్రమం లో బొర్రా రాజశేఖర్,మాజీ మున్సిపల్ చైర్మన్ సుతకాని జైపాల్,కట్ల రంగారావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి,మాజీ జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు లాల్ అహ్మద్,తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బాధ్యులు చెరుకూరి చలపతి, ప్రముఖ వైద్యులు లయన్ కాపా మురళీకృష్ణ, జివిస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు,డాక్టర్ డి కోటయ్య, పి భాస్కరరావు, ఖమ్మం వైద్యులు కన్నెగంటి శివరామకృష్ణ, కాన్సల్టెంట్ డాక్టర్ రావూరి సాయి దీప్ ప్లాస్టిక్ సర్జన్,లు పాల్గొన్నారు.





# 128 కోట్ల రూపాయలతో మధిర పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం..

## భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు..





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 4 (అక్షరంన్యూస్)

మధిర పట్టణంలోని వైయస్సార్ విగ్రహం సమీపంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదివారం భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర పట్టణంలో అండర్ డ్రైనేజ్ ఏర్పాటు కావాలన్నా ప్రజల చిరకాల కోరిక నెరవేర్చడానికి రూ.128 కోట్లు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. మధిర పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌళిక వసతులకు కల్పనకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు నిర్మాణాన్ని 128 కోట్లతో చేపట్టామని, వీటికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిధులు సమ కురుస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో భాగంగా 99.56 కిలో మీటర్ల మేర సీవరేజ్ పైప్ లైన్, 6 వేల 638 గృహాలకు కనెక్షన్, 4 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. పాత డంపింగ్ యార్డ్ వద్ద రాయపట్నం రోడ్డులో 5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మడుపల్లిలో 0.9 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మధిర లేక్ వద్ద అంబర్ పేటలో 0.4 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, ఇల్లందులపాడు సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద 0.5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి నిర్మించడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మధిర పట్టణంలో మేజర్ స్టార్మ్ వాటర్ డ్రైన్, ఆర్.సి.సి రిటైనింగ్ వాల్, ఓ.సి. ఈ.ఎం.ఎస్ పరికరాల అమరిక పూర్తి చేస్తామని, ఈ పనులను రెండు సంవత్సరాల సమయంలో పూర్తి చేయడం జరుగుతుందని, పనులు పూర్తి చేసిన తర్వాత నిర్మాణ సంస్థ 5 సంవత్సరాల పాటు నిర్వహణ చేయాల్సి ఉంటుందని, మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యత ప్రమాణాలకు ఎక్కడ రాజీ లేకుండా చూడాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం వల్ల పట్టణ వాసుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, సీజనల్ వ్యాధుల వ్యాప్తి తగ్గిపోతుందని, పట్టణంలో పారిశుధ్యం , గ్రీనరీ పెరిగేందుకు దోహదం అవుతుందని అన్నారు.
మధిర పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు.
ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం ఆర్డిఓ నరసింహారావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు వెంకటరమణ గుప్తా, మునిసిపల్ కమీషనర్ సంపత్, మధిర తహసీల్దార్ రాంబాబు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్నానాల లక్ష్మీపురం గ్రామంలో పర్యటించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





## ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్

## శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిన...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 4 /వైరా (అక్షరంన్యూస్)

వైరా నది వాగు పై నిర్మాణం చేయనున్న రిటైనింగ్ వాల్ చెక్ డ్యాం, ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించి నిర్దేశించుకున్న గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశం..తెలంగాణ రాష్టం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వైరా మండలం పర్యేటనలో భాగంగా స్నానాల లక్ష్మీపురం గ్రామం లో పర్యేటించారు.వారికి వైరా ఎమ్మెల్యే మాలోతు మాళోత్ రాందాస్ నాయక్ స్వాగతం పలికి గ్రామంలో ప్రసిద్ధి గాంచిన రామలింగేశ్వర స్వామిఆలయ ప్రాంగణంలో కొనసాగుతున్న స్నానాల ఘాట్,స్నానాల గదులు,ప్రహరీ గోడ,వైరా నది వాగు పై నిర్మాణం చేయనున్న రిటైనింగ్ వాల్,చెక్ డ్యాం,ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించి నిర్దేశించుకున్న గడువులోగా అభివ్రృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.వారి వెంట గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పిసిసి జనరల్ సెక్రెటరీ నూతి సత్యనారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు.





# నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన..తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు..మాజీ జెడ్పీటిసి దిరిశాల ప్రమీల




ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 4 /తల్లాడ (అక్షరంన్యూస్)

నూతన వస్త్రాలంకరణ మహోత్సవం తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్టు గొడ్ల బాబురావు ఉమారాణిల కుమార్తె సృజన,నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం వారి కుమారుడు నవదీప్ కు పంచకట్టు వేడుక ఆదివారం అన్నారుగూడెం గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపంలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి తల్లాడ మండల మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి దిరిశాల ప్రమీల, నాయకులు హాజరై వారిని అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఉన్నతమైన స్థితిలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి,ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దుగ్గిదేవర వెంకటలాల్,ఆ పార్టీ జోనల్ సభ్యులు దిరిశాల దాసురావు, నాయకులు మారెళ్ళ దేవేందర్, అసిస్టెంట్ ఇంజనీర్ ఎలక్ట్రిసిటీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇస్నపల్లి శ్రీనివాసరావు, పగిడిపల్లి వెంకటేశ్వరరావు,గోడ్ల వెంకటరత్నం, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మండల యాదవ సంఘం అధ్యక్షులుగా జావ్వాజీ నాగరాజు..

## నియామక పత్రం అందజేసిన కూరాకుల నాగభూషణం..




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 4/ వైరా (అక్షరంన్యూస్)

వైరా మండలం తాటిపూడి గ్రామానికిచెందిన యువకుడు జవ్వాజి నాగరాజు వైరా మండల యాదవ సంఘం అధ్యక్షులుగా నియమితులయ్యారు .దానికి సంబంధించిన నియామక పత్రాన్ని యాదవ సంఘం పెద్దలు మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం నియామక పత్రాన్ని జవ్వాజి నాగరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా జవాజి నాగరాజు యాదవ పెద్దలు కూరాకుల నాగభూషణం,గుమ్మ రోశయ్య తో పాటు పలువురు యాదవ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# పుష్ప అలంకరణ వేడుకకు హాజరైన..చిన్నారులను ఆశీర్వదించిన.లైన్స్ క్లబ్ ప్రతినిధులు..జర్నలిస్టులు.



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 4 /తల్లాడ (అక్షరంన్యూస్)

నూతన వస్త్రాలంకరణ మహోత్సవం తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్టు గొడ్ల బాబురావు ఉమారాణిల కుమార్తె సృజన,నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం వారి కుమారుడు నవదీప్ కు పంచకట్టు వేడుక ఆదివారం అన్నారుగూడెం గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపంలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జివిస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జర్నలిస్టులు హాజరై వారిని అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఉన్నతమైన స్థితిలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు దేవబత్తని సీతారాములు, గోవింద చారి,తదితరులు పాల్గొన్నారు.

# ఉభయ జిల్లాల ప్రజావాణిని పార్లమెంట్ లో వినిపిస్తున్నా..

**ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

**స్థానిక, రాష్ట్రస్థాయి సమస్యలపై లోక్ సభలో 60సార్లు ప్రస్తావించా ..**

**కొత్తగుడెం ఎయిర్ పోర్టు, ధంసలాపురం అండర్ పాస్ అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాను**

**ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆస్పత్రి అభివృద్ధికి సహకరిస్తా..**

**పులిగుండాల ఎకో టూరిజం పార్కు ఏర్పాటు కు కృషి చేశాం ..**

**జర్నలిస్టుల తోడ్పాటు మరువలేనిదన్న రామ సహాయం**

**ఖమ్మంలో పాత్రికేయుల ఆత్మీయ సమావేశం.. విజయవంతం**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 4 (అక్షరంన్యూస్)

ఖమ్మం:ఉభయ జిల్లాల్లో విస్తరించి ఉన్న తన పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ స్థాయి పాత్రికేయుల ఆత్మీయ సమావేశానికి హాజరై..జర్నలిస్టులతో ఆత్మీయంగా మాట్లాడుతూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడారు.



# యాదవులకు రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ హామీ నెరవేర్చాలి..

**తెలంగాణ యాదవ మహాసభ తీర్మానం.**
**తెలంగాణ యాదవ్ మహాసభ ఖమ్మం జిల్లా కమిటీ ఎన్నిక. అధ్యక్ష కార్యదర్శులు వర్కింగ్ ప్రెసిడెంట్ గా కోడి లింగయ్య యాదవ్ గుమ్మ రోశయ్య యాదవ్ భారీ మల్సూర్ యాదవ్..**







ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 4( అక్షరంన్యూస్)

రాష్ట్రంలో యాదవులకు గొర్రెల పంపిణీ పథకం కింద మనిషికి రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాలని తెలంగాణ యాదవ్ మహాసభ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ డిమాండ్ చేశారు. ఖమ్మంలో టీటీడీసీ భవనంలో ఆ సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా కమిటీ తో పాటు వివిధ రంగాల కమిటీలు నియామకం చేశారు. తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా కోడి లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా గుమ్మా రోశయ్య ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా భారీ మల్సూర్ యాదవులను, మహిళా విభాగం అధ్యక్షురాలుగా చిత్తారు ఇందుమతి యాదవ్, యువజన విభాగం అధ్యక్షులుగా జడ మల్లేష్ యాదవ్, విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులుగా చెక్కిలాల మోహన్ రావు యాదవ్, ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులుగా అలా ప్రసాద్ యాదవ్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా చావలి నాగరాజు యాదవ్, వ్యాపార వర్గం జిల్లా అధ్యక్షులుగా చిలకల ఆదినారాయణ కార్యదర్శిగా సార్ కి పాపారావు గార్లతో పాటుగా జిల్లా కార్యవర్గాన్ని 35 మంది తోటి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. దీంతోపాటు రాష్ట్ర కమిటీ లోకి ఖమ్మం జిల్లా నుండి అయిదుగురిని నామినేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మేకల సుగుణ రావు యాదవ్, మాజీ కార్పొరేటర్ పగడాల నాగరాజు యాదవ్, వాకదాని రామకృష్ణ యాదవ్, ముక్కాల కమల యాదవ్, జంగా సత్యనారాయణ యాదవ్ కర్రీ వెంకటేశ్వర్లు యాదవ్ సారిక రాము యాదవ్ దాసరి వెంకన్న యాదవ్ బట్టు షరాబంద్ యాదవ్ ఎర్రబోయిన గోవిందరావు యాదవ్ గోసు వీరభద్రం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ధూప దీప నైవేద్య పథకానికి దరఖాస్తుల ఆహ్వానం..

## మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్ మే 4 (అక్షరం న్యూస్)**

తెలంగాణ గ్రామీణ దేవాలయాలకు అందించబడుతున్న ధూప దీప నైవేద్య పథకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ పథకం కింద అర్హత కలిగిన ఆలయాలకు నెలకు రూ.4వేలు నైవేద్యం కోసం, రూ.6వేలు అర్చకునికి గౌరవ భృతి ఇవ్వనున్నట్లు మంత్రి కొండా సురేఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. endowments.ts.nic.in వెబ్‌సైట్ ద్వారా అప్లై చేసుకోవాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 24వ తరీకు లోపు జిల్లా సహాయ కమిషనర్, దేవాదాయ శాఖ కార్యాలయానికి సమర్పించాలన్నారు.

# ప్రముఖ యూట్యూబర్‌పై కేసు

## పోలీసులు, ప్రభుత్వ పెద్దలపై ఆరోపణలు..



**హైదరాబాద్ మే 4 (అక్షరం న్యూస్)**

బెట్టింగ్ యాప్‌లు ఎంతోమంది జీవితాలను ప్రభావితం చేస్తున్నాయి. దీని బారిన పడి పలువురు ఆత్మహత్య చేసుకున్న ఘటనలు ఇటీవల కాలంలో పెరిగి పోతు న్నాయి. ఎంతోమంది తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారు. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్‌లపై తెలం గాణ ప్రభుత్వం ఉక్కుపాదం మోపు తోంది. ఈ యాప్‌లను కొంతమంది సినీ ప్రముఖులు ప్రమోట్ చేశారు. వీరిపై కూడా రేవంత్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేసిన వారు ఎంతవారైనా విడిచి పెట్టేది లేదని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించింది. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్‌లను హైదరాబాద్ మెట్రోరైలులో ప్రమోట్ చేస్తున్నారని తెలంగాణ హైకోర్టు దృష్టికి పలువురు తీసుకెళ్లారు. అయితే మెట్రోలో బెట్టింగ్ యాప్స్ ప్రచారం వెనుక కొంతమంది ప్రభుత్వ పెద్దలు ఉన్నారంటూ ప్రముఖ యూట్యూబర్, ప్రపంచ యాత్రికుడు అన్వేష్ ఆరోపణలు చేశారు. నిరాధార ఆరోపణలు చేస్తున్నారంటూ అన్వేష్‌పై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సుమోటాగా కేసు నమోదు చేశారు. ఇటీవల కాలంలో అక్రమ బెట్టింగ్ యాప్‌లు ప్రమోషన్లు చేస్తున్న వారిపై వరుసగా అన్వేష్ వీడియోలు చేస్తున్నారు. హైదరాబాద్ మెట్రో రైలులో బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై అన్వేష్ వీడియో చేశారు.

ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తెలంగాణ డీజీపీ జితేందర్, మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, మాజీ సీఎస్ శాంతి కుమారి, ఐఏఎస్‌లు దాన కిషోర్, వికాస్ రాజ్‌లపై అన్వేష్ ఆరోపణలు చేశారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ల ద్వారా రూ.300 కోట్ల అక్రమాలకు పాల్పడ్డారని అన్వేష్ వీడియోలో పేర్కొన్నారు. అవాస్తవంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ అన్వేష్‌పై ఓ కానిస్టేబుల్ ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు అన్వేష్‌పై సుమోటోగా పోలీసులు కేసు నమోదు చేశారు. అధికారుల విశ్వాసనీయతను దెబ్బతీసేలా, ప్రభుత్వం మీద వ్యతిరేకతను కలిగించేలా ఈ వీడియో ఉందని కానిస్టేబుల్ ఫిర్యాదు చేశారు.

# తల్లాడ మండలం రైతు సోదరులు ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసుకోవాలి..

## మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 4 /తల్లాడ (అక్షరంన్యూస్)

కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు
లబ్ధి పొందాలంటే " ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్లో" 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి. 5-5-2025 సోమవారం నుంచి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సూచన మేరకు భూభారతి పోర్టల్ లో భూమి ఉన్న ప్రతి రైతు వారి ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ లింక్ అయిన ఫోనుతో మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారి ( ఏఈఓ)లను సంప్రదించి
ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో రైతు గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడెంటిటీ నెంబర్ )కొరకు నమోదు
తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు, పీఎం కిసాన్, ప్రధానమంత్రి ఫసల్ బీమా, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, భారత ఆహార భద్రత మిషన్ ఇలాంటి మరెన్నో పథకాలు రైతులకు అందాలంటే రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి. తల్లాడ మండల రైతు సోదరులకు తెలియజేయునది ఏమనగా రేపటి నుంచి మీ క్లస్టర్ పరిధిలోని ఏఈ ఓ లు రైతు వేదికలో అందుబాటులో ఉంటారు. కావున రైతులు మీ ఆధార్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకం మరియు ఆధార్ లింక్ అయిన ఫోను నెంబరు తో సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు
ఎండి తాజుద్దీన్ చేసుకోవాలని సూచించారు.



# గీత కార్మికులతో ప్రపంచ నవ్వులదినోత్సవం.

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 4( అక్షరంన్యూస్)**

అంతర్జాతీయ నవ్వుల దినోత్సవం ముదిగొండ మండలం బాణాపురం గ్రామం గీత కార్మికులతో జరుపుకున్నారు ఈ నవ్వుల దినోత్సవంలో బోనాలతో నృత్యాలతో మేళతాళాలతో ఆనందతాండవం చేస్తూ వందలాదిగా గీత కార్మికులు ఈ నవ్వుల దినోత్సవం లో పాల్గొని వివిధ రకాల నవ్వులను సాధన చేశారు ఈ నవ్వులు తో ఏ పనినైనా చేసినట్లయితే మంచి ఫలితాలు వస్తాయి శారీరక మానసిక దారుఢ్యం ,ఆరోగ్యము, ఆనందము బలమైన సమాజం అభివృద్ధి సమాజం నిర్మించవచ్చని, నేటి ఒత్తిడి సమాజంలో ఈ నవ్వులను జీవన విధానంలో ఒక భాగంగా చేసుకుని అందరూ దీన్ని ఆచరించాలని ఈ కార్యక్రమాన్ని గీత కార్మికులతో నిర్వహించిన బెంగళూరు లాఫ్టర్ యోగ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్ అడ్వకేట్ మరికంటి వెంకట్ ఆయన రచించిన జీవనానంద వాచక వైద్య పద్య ముద్రలను చదివి వినిపించారు , మనస్సు శాంతిగా ఉండాలంటే నవ్వాలని మనశ్శాంతితో ప్రపంచ శాంతిని పొందవచ్చునని ఈ శాంతిలేకే వ్యక్తుల దేశాల మధ్య గ్రామాల ప్రాంతాల మధ్య యుద్ధాలు జరుగుతా ఉన్నాయని, అలాంటి యుద్ధాలు జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్క మనిషి ఈ నవ్వుల సాధనం ద్వారా శాంతిని పొంది యుద్ధ వాతావరణం నివారించ వచ్చునని ,స్నేహ సద్భావ వాతావరణాన్ని పెంచుకోవచ్చని తద్వారా అభివృద్ధిని సాధించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ గీత కార్మిక సొసైటీ అధ్యక్షులు మరికంటి రామలింగం కమిటీ సభ్యులు మరికంటి శ్రీనివాసరావు మరికంటి హనుమంతరావు మరికంటి బుచ్చిబాబు వత్సవాయి ఉపేందర్ వట్టికుట్టి నాగేశ్వరరావు మరికంటి నాగేశ్వరరావు మరికంటి విజయ్ బాబు బెల్లంకొండ నాగేశ్వరరావు మరికంటి శ్రీనివాసరావు బెంండి వెంకటేశ్వర్లు సురుగు నరసింహారావు ఇంకా అనేకమంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకొన్నారు.



# ప్రధాని మోదీతో ఎయిర్ చీఫ్ మార్షల్ భేటీ..

**న్యూఢిల్లీ మే 4 (అక్షరం న్యూస్)**

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ క్రమంలో భారత్ ఏ క్షణమైన తమ దేశంపై దాడికి దిగుతోందంటూ పాకిస్థాన్‌లో ఓ విధమైన ఆందోళన వ్యక్తమవుతోంది. అలాంటి వేళ త్రివిధ దళాలలోని ఇద్దరు అధిపతులతో ప్రధాని మోదీ వరుసగా సమావేశమయ్యారు. ఆదివారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీతి సింగ్‌తో సమావేశమయ్యారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ కీలక సమావేశం జరుగుతుండడం ప్రాధాన్యత సంతరిం చుకో ంది.పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌ను భారత్ అష్టదిగ్బంధనం చేస్తోంది. విడతల వారీగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో పాక్‌ను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. అయితే భారత్ ఎప్పుడు దాడి చేస్తోందనని పాకిస్థాన్ వణుకుతోంది. మరోవైపు భారత్ చర్యలపై ప్రధాని మోదీ వరుసగా ఉన్నతా ధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. అందులోభాగంగా ఎయిర్ చీఫ్ మార్షల్ ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఇక శనివారం నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠితో ప్రధాని మోదీ సమావశమైన సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో అరేబియా సముద్రంలోని సరిహద్దులతోపాటు పలు కీలక అంశాలపై ఆయనతో ప్రధాని మోదీ చర్చించినట్లు తెలుస్తోంది.ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి సందర్భంగా 26 మంది మరణించారు.ఈ దాడి వెనుక పాకిస్థాన్ ఉందనేందుకు బలమైన సాక్ష్యాలను భారత్ సంపాదించింది. వాటిని ప్రపంచం ముందు ఉంచింది. అంతేకాకుండా.. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పలు కీలక నిర్ణయాలు తీసుకొంది. అలాగే బారత్‌కు వ్యతిరేకంగా పాక్ సైతం వివిధ నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు ఉప్పు నిప్పుగా మారాయి. ఇక పాకిస్థాన్ అయితే.. భారత్ ఏ క్షణమైనా తమ దేశంపై దాడి చేస్తుందనే భయాందోళనతో ఉంది. అలాంటి సందర్భాల్లో ప్రధాని మోదీ ఉన్నతాధికారులతో వరుసగా సమావేశాలు కావడం.. దాయాది దేశం పాక్‌ను కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది.





# ఓబీసీలకు చట్టసభలలో రిజర్వేషన్స్ కల్పించే సమయం ఆసన్నమైంది

## ఎంపీ వద్దిరాజు డిమాండ్

**హైదరాబాద్ మే 4 (అక్షరం న్యూస్)**

అన్ని రంగాలలో తీవ్ర అన్యాయానికి, అణిచివేతకు గురవుతున్న ఓబీసీలకు చట్టసభలలో రిజర్వేషన్స్ కల్పించే సమయం ఆసన్నమైందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటుగా కులగణనను కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని తమ బీఆర్ఎస్ స్వాగతిస్తున్నదని చెప్పారు.కులగణనతో మాత్రమే సరిపెట్టకుండా,వాటి జనసంఖ్య దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్స్ కూడా అమలుపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఓబీసీ వర్గానికి చెందిన ప్రధాని నరేంద్రమోడీ రిజర్వేషన్స్ ప్రవేశపెట్టి అమలుపర్చడానికి ఈ కులగణన దోహదపడుతుందని,అందుకు ఇది సరైన సమయమని ఎంపీ వద్దిరాజు అభిప్రాయపడ్డారు.హైదరాబాద్ గచ్చిబౌలి యశోదా ఆస్పత్రి యాజమాన్యం ఆదివారం ఏర్పాటు చేసిన కాపు ఆత్మీయ సమ్మేళనానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జరిపించిన సర్వేలో బాగా తొండి (తప్పులు)జరిగిందని మున్నూరుకాపు,ఇతర బీసీ కులాల జనాభాను 50లక్షల వరకు తక్కువ చేసి చూపడం జరిగిందని, దీనిని తాము తీవ్రంగా ఖండించడం జరిగిందన్నారు.పవన్ కళ్యాణ్ సినిమా రంగంతో పాటుగా రాజకీయంగా కూడా బాగా ఎదగడం సంతోషకరమన్నారు.ప్రాంతాలు వేరైనా కూడా కాపు,తెలగ, తూర్పు కాపు,బలిజ,ఒంటరి,మున్నూరుకాపులంతా ఒక్కటేనని,మనమందరం ఇదేవిధంగా సంఘటితంగా ముందుకు సాగితే ఇరు తెలుగు రాష్ట్రాలలో రాజకీయంగా మరింత బలపడొచ్చని ఎంపీ వద్దిరాజు చెప్పారు.మన సామాజిక వర్గానికి చెందిన వివిధ పేర్లతో పిలువబడుతున్న వారు పలు రాష్ట్రాలలో కూడా గణనీయమైన సంఖ్యలో ఉన్నారని,పార్లమెంట్ సభ్యులలో సుమారు 200 వరకు ఉండొచ్చని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి రాంమోహన్ రావు తదితర కాపు ప్రముఖులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసి కోరడంతో ఈ పక్కనే ఉన్న విలువైన 7 ఎకరాలను కేటాయించడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.కాపు,మున్నూరుకాపు,తెలగ, తూర్పు కాపు, బలిజ,ఒంటరి కులాల వారికి 6,000 రాయితీ కార్డులను యశోదా ఆస్పత్రి యాజమాన్యం అందిస్తుండడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా ఆస్పత్రి చైర్మన్ రవీందర్ రావు ఎంపీ వద్దిరాజును శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు.ఈ సమ్మేళనంలో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటకలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# మల్లన్న ఆలయంలో పంచాయతీ అధికారి పూజలు



**ఓదెల/పెద్దపల్లి మే 04 (అక్షరం న్యూస్)**
ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో జిల్లా పంచాయతీ అధికారి మొక్కులు చెల్లించుకున్నారు. జిల్లాలోనే అతిపెద్ద శైవ పుణ్యక్షేత్రమైన భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి ఆదివారం జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య. సతీసమేస్తంగా ఆలయానికి చేరుకొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన అధికారికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయానికి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అందించారు అనంతరం జిల్లా పంచాయతీ అధికారికి ఆలయ అధికారులు శాలువాతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు ఈ కార్యక్రమంలో ఓదెల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు గోలి చంద్రమౌళి పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -04(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో జిల్లా పరిషత ఉన్నత పాఠశాలలో 2006-2007 పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. 18వసంతాలు పూర్తి అయినా సందర్భంగా అప్పటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలు పూలమాలతో సన్మానించి మెమొంటోలను అందజేశారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## ఫోటోగ్రాఫర్ బాధిత కుటుంబానికి. ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కుటుంబ భరోసా చెక్కు అందజేత



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గుండెపోటుతో కొద్ది రోజుల క్రితం మరణించిన ఫోటో గ్రాఫర్ పల్లికొండ నాగరాజు కుటుంబానికి ఫోటో గ్రాఫర్ రాష్ట్ర అసోసియేషన్, స్థానిక అసోసియేషన్ సభ్యులు లక్షా 80 వేల రూపాయల చెక్కును అందించారు. ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన ఫోటోగ్రాఫర్ పల్లికొండ నాగరాజు కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబానికి రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ ప్రవేశపెట్టిన కుటుంబ భరోసా ఒక లక్ష 60 వేలు, రామగుండం,ఎన్టిపిసి, అంతర్గాం, ఎఫ్సిఐ అసోసియేషన్ 20వేల రూపాయలు మొత్తము ఒక లక్ష 80 వేల రూపాయల చెక్కును రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ఆదేశాల మేరకు జిల్లా ప్రెసిడెంట్ పోగుల విజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్ అల్లం సతీష్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ , రామగుండం, అంతర్గం, ఎఫ్సిఐ అసోసియేషన్ ప్రెసిడెంట్ అర్షణపల్లి రాజు స్థానిక ఫోటోగ్రాఫర్స్ తో కలిసి కుటుంబ భరోసా చెక్కును పల్లికొండ నాగరాజు కుటుంబ సభ్యులకు అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ గొల్లపల్లి రామలింగం, రాజు, రవి, శ్రీను, మెండే శంకర్, వేణు, శంకర్, రిపోర్టర్ కంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మండల బీజేపీ అధ్యక్షుడిగా సౌళ్ళ క్రాంతి నియామకం

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -04(అక్షరం న్యూస్ )**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడిగా అవునూర్ గ్రామానికి చెందిన సౌళ్ళ క్రాంతి కుమార్ నియమితులయ్యారు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ప్రకటించారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరంగా కష్టపడి పని చేస్తానన్నారు. బేజేపీ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు. తన ఎన్నికకు సహకరించిన పార్టీ శ్రేణుల కు కృతజ్ఞతలు తెలిపారు. గత బిజెపి మండల అధ్యక్షులుగా నామపూర్ గ్రామనికి చెందిన మెరుగు అంజగౌడ్ ప్రస్తుతం సిరిసిల్ల జిల్లా బిజెపి కౌన్సిలర్ గా, నియమితులయ్యారు..

# ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం....

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -04(అక్షరం న్యూస్ )**
ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో ముస్తాబాద్ జిల్లా పరిషత్ అవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హెూదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ముస్తాబాద్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది పూర్వ విద్యార్థులంతా తమ కుటుంబ సభ్యులతో కలిసి ఒకే వేదిక వద్దకు చేరుకొని తమ చిన్ననాటి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు..ఈ సందర్భంగా



తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సాంప్రదాయ పద్ధతిలో సభా స్థలానికి ఆహ్వానించారు. ఉపాధ్యాయులకు పుష్ప గుచ్ఛాలు అందజేస్తూ వేదిక పైకి సగౌరవంగా తీసుకెళ్లారు . అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. స్నేహితులందరూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు జ్ఞాపికలు అందజేసి శాలువాతో సన్మానించారు. మధుర జ్ఞాపకాలను తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు.

# జూల రాజయ్య మరణం తీరనిలోటు

**సమతా సైనిక దళ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్వల్ దుర్గం నగేష్**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** స్థానిక రామగుండం మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీకి చెందిన జూల రాజయ్య మరణం వారి కుటుంబానికి తీరని లోటుని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమత ఫౌండేషన్ చైర్మన్ దుర్గం నగేష్ అన్నారు. ఆదివారం స్థానిక ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో నిర్వహించిన జూల రాజయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మూడవ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్, నాలుగో డివిజన్ అధ్యక్షులు బొడిగె భరత్ గౌడ్ లతో కల్సి దుర్గం నగేష్ హాజరై రాజయ్య చిత్ర పటానికి పూలు వేసి జోహార్లు అర్పించారు.. అనంతరం మాట్లాడుతూ జూల రాజయ్య సేవలు గుర్తు చేశారు. మంచికి మానవత్వానికి మారుపేరు రాజయ్య అని, అందరి తలలో నాలుకలా మెదిలే ఆయన మన మధ్యలో లేకపోవడం బాధాకరమన్నారు. వారి వారసత్వంలో వచ్చిన అవినాష్ కూడా సేవలో ముందుంటున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల , కాంగ్రెస్ పార్టీ మూడో డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాసా సునీత, తాళ్లపల్లి జయ, నాసా నరేష్,ఆరే రాజన్న, రాము, రాజేష్, శ్రావణ్ శ్రీకాంత్, రెడ్డి , రాజయ్య కుటుంబ సభ్యులు కుటుంబ సభ్యులు జూలా రమేష్, శ్రీను , విజయ్ జూల అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక్కడే చదివి ఇక్కడే రాసి ఎక్కడికో వెళ్ళాము



**ఓదెల /పెద్దపల్లి మే 04(అక్షరం న్యూస్)**
ఇక్కడే చదివి ఇక్కడే రాసి ఎక్కడికో వెళ్ళాము అని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా గురువులను ఘనంగా సన్మానం చేశారు 22 సంవత్సరాల క్రితం ప్రభుత్వ హైస్కూల్లో పదవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఆదివారం కొలనూరు జెడ్పి హైస్కూలు ఆవరణలో 2002-2003 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఒక్కటిగా సభ ఏర్పాటు చేసుకొని చదువు చెప్పిన గురువులను రప్పించుకొని పాదాభివందనాలతో మొదలుపెట్టి జ్యోతి ప్రజ్వలన చేసి గురువులను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 22 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు తమ కలయిక ఏర్పాటు చేసుకోవడం ఎంతో అభినందనీయమని నాటి విద్యార్థులుగా ఉన్న వారు నేడు కుటుంబ యజమానులుగా బిజీ జీవితాలను గడుపుతున్న తరుణంలో ఒక వేదికను ఏర్పాటు చేసుకొని అందరూ కలుసుకోవడం నిజంగా నేటి కాలంలో ఎంతో మంచి మార్గమని దానితో నిరంతరం ఒక వేదికతో పలువురికి సహాయ సహకారాలు అందించే అలవాటు చేసుకోవాలని నాటి స్నేహితులను మరవకుండా నేటి వరకు తోడుగా నిలవాలని అలాగే సభ వేదికపై ముందుగా ఒకరినొకరు కుటుంబ సభ్యులతో పరిచయాలు చేసుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆట పాటలతో హంగామా చేసుకున్నారు. చదువుకున్న రోజులను మిత్రులను మరువకుండా స్నేహాలను పెంచుకొని మంచి మార్గంలో నడుచుకోవాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ సమావేశం లో నాటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల ప్రతినిధులు జంగా కుమార్ రెడ్డి, జంగం భాస్కర్ యాదవ్,కర్రె ప్రభాకర్ రెడ్డి, ఓదెల నరేందర్, సుమన్, శ్రీనివాస్, సంధ్య, సుధారాణి, భవాని,కృష్ణవేణి, శిరీష,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# మే 11న జరిగే సంక్రాంతి మధుసూదన్ రావు సంస్మరణ సభను జయప్రదం చేయండి...

**సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**హాజరుకానున్న సిపిఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, యం.సాయిబాబ, రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, పోతినేని సుదర్శన్ రావు**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 4/ వైరా (అక్షరంన్యూస్)**
సిపిఐ(ఎం) ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు, వైరా, కొణిజర్ల ప్రాంతాల కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు సంస్మరణ సభ సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మే 11వ తేదీన వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో జరుగుతుందని, పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, అబిమానులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని సంస్కరణ సభను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ వైరా డివిజన్ కార్యదర్శివర్గ సమావేశం చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన వైరా సిపిఎం కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో జరిగింది. ఈ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజలు, కార్మికులు, కర్షకుల పక్షాన జరిగిన అనేక ఉద్యమాలు, పోరాటాలకు నాయకత్వం వహించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సిపిఎం పార్టీ విస్తరణకు ఎనలేని కృషిచేసిన పేద ప్రజల పక్షపాతి కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు అని కొనియాడారు. అనేక నిర్బంధాలు, దాడులు, రాజకీయ ఘర్షణలను తట్టుకొని నిలబడి పార్టీ విస్తరణకు నిరంతరం కృషి చేశారని అన్నారు. ప్రజల అనేక సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడారని, అనేక గ్రామాల్లో పార్టీని దెబ్బతీయడం కోసం పాలకవర్గాలు, రాజకీయ పక్షాలు చేసిన కుట్రలను భగ్నం చేస్తూ పేదల పక్షాన నిలబడ్డారని ఆయన తెలిపారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో జరిగే



నిబద్ధత కలిగిన ఆదర్శ కమ్యూనిస్టు సంక్రాంతి మధుసూదన్ రావు సంస్కరణ సభకు సిపిఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవలు, కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రం, యం. సాయుబాబ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు తోపాటు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని ఆయన ప్రకటించారు.

మే 11 ఉదయం 9 గంటలకు జరుగు సంస్కరణ సభకు పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, అబిమానులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆకాల వర్షంతో రైతుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ యంత్రాంగం అలసత్వం వహించకుండా రైతులు పండించిన వరి ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైతులకు అండగా నిలబడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు సుంకర సుధాకర్, తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, మచ్చా మణి, దొంతబోయిన నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వీర్లపల్లి వృద్ధాశ్రమంలో ఘనంగా జరిగిన నవ్వుల దినోత్సవం

## కామెడీ స్కిట్స్‌తో సందడి చేసిన స్మైల్ ప్లీజ్ సభ్యులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



నేటి దైనందిన జీవితంలో మనిషి ఉద్యోగ, వ్యాపార, వ్యవహార విషయంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాడని, అందుమూలంగా వయసుతో నిమిత్తం లేకుండానే బిపి, షుగర్ వంటి వ్యాధులు సంక్రమిస్తున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారని, అలాంటి ఒత్తిడి నివారణకు దివ్యమైన ఔషధం నవ్వేనని పలువురు పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ సభ్యులు వీర్లపల్లి గ్రామంలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో 'నవ్వుల నజరానా-హాస్యవల్లరి' నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు మేజిక్ రాజా మాట్లాడుతూ కృత్రిమంగా కాసేపు నవ్వినా.. ఫీల్ గుడ్ హార్మోన్స్ బాడీలో రిలీజ్ అయ్యి.. మనిషి ఆరోగ్యంగా ఉంటాడని, నవ్వితే హ్యాపీ.. నవ్వకపోతే బీపీ.. అని వైద్యులు సూచిస్తున్నారన్నారు. నవ్వు ప్రయోజనాలను అందరికీ తెలిపేందుకు 1998లో డాక్టర్ మదన్ కటారియా జనవరి 10న మొదటిసారిగా లాఫింగ్ యోగా పేరుతో నవ్వుల దినోత్సవం నిర్వహించారన్నారు. అనంతరం ప్రతిఏటా మే మొదటి ఆదివారం ప్రపంచవ్యాప్తంగా నవ్వుల దినోత్సవం నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారిందన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజల ఒత్తిడిని దూరం చేసి నవ్వులు పంచడానికి 2007, డిసెంబర్ 16న స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ ఏర్పాటు చేశామన్నారు. నాటినుండి స్థానికంగానే కాకుండా పలు జిల్లాలలో, హైదరాబాద్, ఒంగోలు, విశాఖపట్నం ప్రాంతాల్లో సైతం నిర్వహించిన హాస్యవల్లరి కార్యక్రమాలలో పాల్గొన్నామన్నారు. తమ క్లబ్ ఆధ్వర్యంలో 'సరదాగా కాసేపు నవ్వుకుందాం!' వీడియో సిడిని రూపొందించామని, దూరదర్శన్ లో, పలు సినిమాలలో సైతం తమ సభ్యులు నటించారన్నారు. ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి అతిధులుగా హాజరైన పలువురు మాట్లాడుతూ నా అనేవారులేక.. ఒంటరితనంతో.. నైరాశ్యంలో ఉన్న వృద్ధులలో ఆనందం నింపడానికి స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ తమ కార్యక్రమానికి ఈ వృద్ధాశ్రమాన్ని వేదికగా చేసుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం క్లబ్ సభ్యులను జరీ కండువాలతో సత్కరించి అభినందించారు. కాగా ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మేజిక్ రాజా, చంద్రపాల్, హరి ప్రదర్శించిన పలు కామెడీ స్కిట్ లు, మేజిక్ రాజా మాట్లాడే బొమ్మ, హరి ఇంద్రజాల ప్రదర్శన వృద్ధులను విశేషంగా ఆకట్టుకుంది. తమ వయస్సును సైతం మర్చిపోయిన వృద్ధులు నవ్వులు, కేరింతలతో చప్పట్లు కొట్టారు. ఆనందంగా గడిపారు. స్పందించిన ఆశ్రమవాసి సకినాల రాజమౌళి సైతం తన జోక్స్ తో అలరించారు. కార్యక్రమ అనంతరం క్లబ్ సభ్యులు వృద్ధులకు మధ్యాహ్న భోజనం అందించడంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్మైల్ ప్లీజ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మేజిక్ రాజా, చంద్రపాల్, సభ్యులు, పాత్రికేయులు దయానంద్ గాంధీ, పొన్నం విజయ్ కుమార్ గౌడ్, మేజిక్ హరి, మొగరం గట్టయ్య, వై.లెనిన్, ఆశ్రమ నిర్వాహకులు పీటి స్వామి, గంట సత్తయ్య, జాకా సత్యనారాయణ, కోటగిరి శ్రీనివాస రావు, బట్టల వెంకట్ గౌడ్, సీతారాం రెడ్డి, జై హింద్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ఐక్యతకు భగీరథ ప్రయత్నం

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ

**పెద్దపల్లి టౌన్ మే 4 అక్షరం న్యూస్,**



పెద్దపల్లి కలెక్టర్ సమావేశ మందిరంలో భగీరథ జయంతిని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సమావేశానికి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రంగారెడ్డి అధ్యక్షత వహించగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా భగీరథ జయంతిని జరుపుతూ ఆయన చారిత్రి ఇతివృత్తం సమాజానికి తెలియజేయడం సంతోషదాయకమని అన్నారు. గంగను బువి నుండి దీనికి తీసుకువచ్చిన భగీరథ మహర్షి చరిత్ర ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు .భగీరథ సామాజిక వర్గానికి చెందిన ఉప్పరి సాగర కులస్తులు బీసీల ఐక్యతకు భగీరథ ప్రయత్నం జరపాలని ఈ సందర్భంగా తాడూరి శ్రీమన్నారాయణ పిలుపునిచ్చారు. ఆయా మహనీయుల ఉత్సవాలను కుల ఉత్సవాలుగా మార్చేశారని శ్రీమన్నారాయణ ఆవేదన చెందారు. జరగబోయే దేశవ్యాప్త కులగనలలో భాగంగా సాగర ఉప్పర కులస్తులు భాగస్వామ్యమై వారి సామాజిక స్థితిని సర్వే అధికారులకు చెప్పాలని కోరారు. భాగంగా సర్దార్ పాపన్న జయంతికి గౌడ కులస్తుల హాజరవుతున్నారని, చాకలి ఐలమ్మ జయంతికి రజకులు హాజరవుతున్నారని, కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతికి పద్మశాలీలు హాజరవుతు న్నారని అన్నారు ఈ త్యాగదనులందరూ కులాల మతల అతీతంగా సమాజ అభివృద్ధికి పోరాటాలు జరిపారని తెలిపారు. వీరిని ఒక కులానికి వర్గానికి అంటగట్టి ఎవరికి వారు తక్కువ స్థాయికి దిగదార్చుకుంటున్నారని తెలిపారు. త్యాగదనుల పోరాటాలు సేవలు సమాజంలో సార్వజనితమని తెలిపారు. నాగరికత పుట్టినప్పటి నుండి సాగర ఉప్పరుల చరిత్ర నిర్మాణమైందని అన్నారు. పెద్దపెద్ద పట్టణాలు నగరాలు నిర్మించడంలో సాగర కులస్తుల మేధస్సు గర్వించ తగ్గదని తెలిపారు. నాగరికత నిర్మాణంలో సాగర్ కులస్తుల పాత్ర వెలకట్టలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అభివృద్ధి సంక్షేమ అధికారి రంగారెడ్డి పెద్దపల్లి సాగర ఉప్పర సంఘం నాయకులు లక్ష్మణ్ లతో పాటు వెంకటేశం శ్రీనివాస్ సాగర్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా స్థాయి వర్క్ షాప్..

# గోదావరిఖని మూడు మండలాల అధ్యక్షులు ఎంపిక







**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూ**

పెద్దపల్లి జిల్లా అకేషన్స్ బ్యాంకెట్ హాల్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు మరియు ప్రభారీలతో కలసి "సంస్థాగత సంరచన %-% జిల్లాస్థాయి వర్క్‌షాప్" ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ కోనేటి అంజు కుమార్ రెడ్డి గారు (నిర్మల్ జిల్లా మాజీ అధ్యక్షులు), శ్రీ ఎర్రవెల్లి రఘునాథ్ (జిల్లా సంస్థాగత సంరచన ప్రభారీ), శ్రీ కర్రే సురేందర్ రెడ్డి (పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు), మరియు కందుల సంధ్యారాణి (రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జ్) హాజరై కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీజేపీ వ్యూహాత్మకంగా కార్యకర్తల శిక్షణ, సంస్థాగత పరిపక్వత, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఓటర్లతో బంధాన్ని బలపర్చే దిశగా సాగుతున్నదని తెలిపారు. కొత్తగా నియమితులైన మండల అధ్యక్షులు పార్టీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని కోరారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పాత్ర అమూల్యమని, సమిష్టిగా కృషి చేస్తే వచ్చే ఎన్నికల్లో విజయాన్ని సాధించడం సులభమవుతుందన్నారు. సభ అనంతరం జిల్లాలోని పలు మండలాలకు నూతన మండల అధ్యక్షుల నియామకం జరిగిందిరామగుండం నియోజకవర్గం జనగామ మండల అధ్యక్షులుగా గుండబోయిన భూమయ్య గారు, పాలకుర్తి మండల అధ్యక్షులుగా మేర్గు నరేష్ గౌడ్ గారు, లక్ష్మీనగర్ మండల అధ్యక్షులుగా ఊరగొండ అపర్ణ ను నియమించారు... ఈ నియామకాలతో బీజేపీ పల్లె నుంచి పట్టణం వరకూ మరింత బలపడుతుందని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఆస్తి పన్ను వసూళ్లలో ఎర్లీ బర్డ్ ఆఫర్‌తో

# రామగుండంలో భారీ స్పందన

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎర్లీ బర్డ్ ఆఫర్ లో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్ను చెల్లించిన వారికి ఐదు శాతం రాయితీ వర్తించే పథకానికి రామగుండం నగర ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తున్నది. శనివారం నాటికి రామగుండం నగర పాలక సంస్థ 47 .6 శాతం పన్ను వసూళ్లు సాధించి రాష్ట్రంలోని మునిసిపల్ కార్పొరేషన్ లన్నింటిలో మొదటి స్థానంలో కొనసాగుతున్నది. రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ గా వ్యవహరిస్తున్న అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణశ్రీ ఎర్లీ బర్డ్ ఆఫర్ ప్రకటించిననాటి నుండి ప్రతిరోజూ సంబంధిత అధికారులు, సిబ్బందితో సమీక్షిస్తూ పన్ను వసూళ్లు పెరిగేలా చైతన్య పరుస్తున్నారు. దీంతో నగర పాలక సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్ను మొత్తం డిమాండ్ రూ 18 కోట్ల 94 లక్షలు కాగా సుమారు 9 కోట్ల రూపాయలకు పైగా ఇప్పటికే వసూలు అయింది. కాగా ఐదు శాతం రాయితీ పథకం ముగింపు గడువు మరో మూడు రోజుల్లో మే 7వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో త్వరపడి పన్ను చెల్లించి ఐదు శాతం రాయితీ పథకం సద్వినియోగం చేసుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఒక ప్రకటనలో పన్ను చెల్లింపుదారులను కోరారు.

# రైతులకు అవగాహన సదస్సు విజయవంతం చేయండి

### - జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి

**పెద్దపల్లి టౌన్ మే 04 అక్షరం న్యూస్**




సోమవారం రోజున ఉదయం 8.00 గంటలకు ఊశన్నపల్లి గ్రామం లోని హనుమాన్ దేవాలయం దగ్గర ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు మరియు వ్యవ సాయ శాఖ పెద్దపల్లి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించబడుతున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమానికి పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి మరియు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొననున్నారు అని తెలిపారు అలాగే ఈ కార్యక్రమంలో రైతులకు సాగులో సందేహాలను నివృత్తి చేయుటకు డాక్టర్ శ్రీధర్ సిద్ది శాస్త్ర వేత్త మరియు హెడ్ వ్యవసాయ పరిశోధనా స్థానం కూనారం మరియు డి.నాగార్జున మండల వ్యవసాయ అధికారి శ్రీరాంపూర్ పాల్గొంటారు అని అన్నారు కావున ఈ కార్యక్రమానికి శ్రీరాంపూర్ మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు డైరెక్టర్లు ప్యాక్స్ అధ్యక్షులు డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు అభ్యుదయ రైతులు రైతు సంఘాలు రైతు సోదరులు అందరూ కూడా అధిక సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఒక ప్రకటనలో కోరారు.

### సౌత్ ఇండియా జోనల్ అవార్డు విజేత గా "కృష్ణవేణి"




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 04 అక్షరం న్యూస్:**

హైదరాబాద్ గచ్చిబౌలి లో గల లీ-మెరిడియన్ 5 స్టార్ హెూటల్లో లీడ్ సంస్థ వారు నిర్వహించిన ఆల్ ఇండియా సౌత్ జోనల్ శిక్షా అవార్డ్స్ కార్యక్రమంలో దాదాపుగా 3000 పాఠశాలలు పాల్గొన్న ఈ పోటీలలో స్థానిక రామగిరి మండలం, కల్వచర్ల గ్రామంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆల్ ఇండియా సౌత్ జోనల్ విజేత నిలవడం గమనార్హం. ఇట్టి కార్యక్రమంలో లీడ్ సీ.ఈ.ఓ. సుమిత్ మెహతా, అకాడమిక్ హెడ్ దీపక్ హరిహరన్ వారి చేతుల మీదుగా పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ లు అవార్డులు అందుకున్నారు. ఆల్ ఇండియా సౌత్ జోనల్ విజేత గా నిలిచిన కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి ని, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ ని , ఇందుకు కృషి చేసిన కో-ఆర్డినేటర్స్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను ట్రస్మా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ యాదగిరి గౌడ్ , పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కంది రవీందర్ రెడ్డి , గౌరవ అధ్యక్షులు అంజారెడ్డి , సమ్మారావు , ట్రస్మా రామగుండం సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి లు అభినందించారు.

### నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 04 అక్షరం న్యూస్:**

రామగిరి మండల (పన్నూర్ గ్రామ) లో లద్నాపూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ ఉప సర్పంచ్ తొట్ల మధునయ్య-కుమారి నూతన గృహప్ప కార్యక్రమంలో ఆదివారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్-సునీత పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, మాజీ జడ్పిటిసి ఎల్లా రామ్మూర్తి పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్, మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు, దుబాసి రంగయ్య, తాళ్లపల్లి నారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మట్ట రాజు కుమార్ పన్నూర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఏరావేనా అజయ్ శ్రీధర్ వీణ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ దుర్మరణం

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 04:**
జనగామ నుండి గోవర్ధనగిరికి మోటారు సైకిల్పై వెళ్తున్న మండలంలోని గోవర్ధనగిరి మాజీ సర్పంచ్ ముప్పిడి యాదగిరి (55) హన్మకొండ వైపు వెళ్తున్న టాటా ఎసి వాహనం వెనుక నుండి డీ-కొనడంతో తీవ్ర గాయాలు కాగా, వరంగల్ ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో దుర్మరణం చెందిన సంఘటన వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై కోమల్ల టోల్ ప్లాజా వద్ద ఆదివారం చోటుచేసుకుంది. ముప్పిడి యాదగిరి జనగామ నుండి తన మోటారు సైకిల్ పై గోవర్ధనగిరికి వెళ్తుండగా, కోమల్ల టోల్ ప్లాజా సమీపంలో జనగామ నుండి హన్మకొండ వైపు వెళ్తున్న టాటా ఎస్ వాహనం వెనుక నుండి ఢీ-కొట్టింది. ఘటనలో మోటారు సైకిల్ పై వెళ్తున్న ముప్పిడి యాదగిరికి తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం వరంగల్ తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. యాదగిరి 2001 నుండి 2006 వరకు గోవర్ధనగిరి సర్పంచ్ గా పని చేశాడు. మృతునికి భార్య సుజాత, ఇద్దరు కుమారులు సందీప్, దీపక్ ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి, నరేష్ తెలిపారు

# భక్తి శ్రద్ధలతో బొడ్రాయికి జలాభిషేకం... పోచమ్మ తల్లికి బోనాలు

?

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 04:**
మండల కేంద్రంలో ఐదు రోజుల పాటు వైభవంగా నిర్వహించే గ్రామ దేవతల ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా మెదటి రోజు మహిళలు భక్తి శ్రద్ధలతో బొడ్రాయికి జలాభిషేకం చేశారు. అనంతరం పోచమ్మ తల్లికి నైవేద్యాలతో పాటు బోనాలు సమర్పించి మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు. పాడిపంటలతో, పిల్లా పాపలతో చల్లగా చూడాలంటు పోచమ్మ తల్లి వేడుకున్నారు, గ్రామ దేవతల ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను చేశారు కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, తాజా మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్ మణికంఠ, మాజీ సర్పంచ్ పోకల శివకుమార్, మహమ్మద్ బాసూమియా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మాజీ ఎంపీటీసీ పేర్నె ఉషరవి, నీలం యువరాజ్, కడారి రవి, గూడ లలిత, నీలం వనమాల, జ్యోతి, పద్మ, అనిత సాయిప్రియ. మౌనిక, సంధ్యారాణి, ఉమ, రజిత, ప్రేమలత, కవిత, లావణ్య పాల్గొన్నారు.



# తెలగవరం గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ..




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 4/ తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ మండల పరిధిలోని తెలగవరం గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర అవగాహన కార్యక్రమాన్ని తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రాజ్యాంగ రూపకర్తలను స్వాతంత్ర సమరయోధులను కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి ప్రభుత్వం చిన్నచూపు చూస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న తరుణంలో పేద మధ్యతరగతి ప్రజలు వారి హక్కులను పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ అధిష్టానం పార్టీ పెద్దలు దేశ ప్రజలకు అండగా ఉండి వారి హక్కులను కాపాడటం కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి నాంది పలికరన్నారు. ప్రజలలో చైతన్యం కల్పించాడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు వివిధ హోదాలలో ఉన్న ప్రజాప్రతినిధులు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లో భాగస్వామ్యమై దేశ ప్రజలను కాపాడాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ ఆదేశాలు ఆచరించాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, ఖమ్మం జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కటికి కిరణ్ కుమార్ ,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు వారాల అజయ్, తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము నరసింహారావు, మోత్కూరి శ్రీనివాసరావు. తూము అనంతరావు. బ్రహ్మయ్య.నరసింహారావు. బుజ్జిబాబు. మస్తాన్. ప్రకాష్. అచ్చారావు. ఏసుదాసు. నరసింహారావు .యేసు.నాగు తెల్లవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుటుంబ నియంత్రణలో మగాళ్ల వెనకడుగు

## జిల్లా వ్యాప్తంగా 0.7 శాతం మందే ముందుకు పతులకు కు.ని వద్దంటున్న సతులు





**హైదరాబాద్ అక్షరం న్యూస్:**
ప్రతి దాంట్లో లేడీసే ఫస్ట్.. అని ఏ సందర్భంలో అన్నారో గానీ, ప్రేమ, ఆప్యాయతలు చూపించడంతో పాటు కుటుంబం లాంటి సమాజాన్ని కాపాడటంలోనూ నారీమణులే ముందుంటున్నారు. కుటుంబ నియంత్రణలో మహిళలే కీలక భూమిక పోషిస్తున్నారు. ప్రస్తుతమున్న ఆర్థిక, సామాజిక అవసరాలకు అనుగుణంగా ఇద్దరు పిల్లలే ముద్దు..ఆ తరువాత వద్దు అంటూ కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సల్లో పురుషులకంటే అతివలే అధికంగా ఉన్నారు. వైద్యులు భార్యాభర్తలిద్దరికీ కౌన్సెలింగ్ ఇచ్చినా కూడా పురుషులు ఈ విషయంలో ముందుకు రావడం లేదు. మరోవైపు కొందరు మహిళలు తమ భర్తలకు శస్త్ర చికిత్స వద్దంటూ తమకు మాత్రమే చేయాలని చెబుతున్నారు. జిల్లాలోని సుల్తాన్‌బజార్ మెటర్నిటీ ఆసుపత్రిలో గతేడాది జనవరి నుంచి నేటి వరకు 325 కు.ని ఆపరేషన్లు నిర్వహించగా, అందులో ఒక్కరంటే ఒక్కరూ కూడా పురుషులు లేకపోవడం గమనార్హ ం. ఒక్కశాతం కూడా లేరు.. కుటుంబ నియంత్రణకోసం భార్యాభర్తలు ముఖ్యంగా రెండు పద్ధతులను అనుసరిస్తుంటారు. అందులో మొదటిది ఒక బిడ్డ పుట్టిన తరువాత ఆ బిడ్డకు సరైన పోషకాలు అందించిన అనంతరం మొదటి బిడ్డకు రెండో బిడ్డకు మధ్యలో రెండు నుంచి మూడేండ్ల గ్యాప్‌ను టెంపరరీ పద్ధతిగా పేర్కొంటారు. ఒక్కరూ లేదా ఇద్దరు సంతానం కలిగిన తరువాత శాశ్వతంగా పిల్లలు వద్దనుకునే దంపతులకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేస్తుండటం గమనార్హం. మహిళలకు ట్యూబెక్టమీ, పురుషులకు వాసెక్టమీ శస్త్ర చికిత్సల ద్వారా కుటుంబ నియంత్రణ చేస్తారు. ముందుగా భార్యాభర్తలకు కౌన్సెలింగ్ ఇచ్చిన తరువాత ఇద్దరిని వైద్యులు ఒప్పిస్తారు. భార్యాభర్తలిద్దరూ కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేసుకోవాలని సూచిస్తారు. చాలా మంది పురుషులు కుటుంబ నియంత్రణకు ముందుకు రావడం లేదు. తమ భర్తలకు కుటుంబ నియంత్రణ వద్దని తానే చేసుకుంటానని చాలా మంది భార్యలు కుటుంబ నియంత్రణకు ముందుకొస్తున్నారు. హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా గతేడాది మార్చి నుంచి ఇప్పటివరకు హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా 9,626 కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహించగా వారిలో 9552 మంది మహిళలు కు.ని ఆపరేషన్లు చేయించుకున్నారు. కేవలం 74 మంది పురుషులు మాత్రమే కుటుంబ నియంత్రణ చేయించుకున్నారు. ఏడాది కాలంలో కనీసం ఒక్కశాతం పురుషులు కూడా శస్త్రచికిత్స చేయించుకోలేదు. జిల్లాలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులు, కింగ్‌కోటీలోని జిల్లా ఆసుపత్రితో పాటు నిలోఫర్, పేట్లబుర్జ్, సుల్తాన్‌బజార్ మెటర్నిటీ ఆసుపత్రి, గాంధీ ఆసుపత్రుల్లో సైతం కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. పురుషులకు నిర్వహించే కుటుంబ నియంత్రణలో చర్మాన్ని కత్తిరించకుండా(నో స్కల్‌పెల్) తేలికపాటి శస్త్ర చికిత్సను అందుబాటులోకి తెచ్చారు. ఈ విషయం తెలియక చాలా మంది పురుషులు అపోహలకు గురై కు.ని ప్రభావం తీవ్రంగా ఉంటుందని భావిస్తున్నారు. మరోవైపు తమ కుమారుడికి కు.ని చేస్తే తమ వంశం పరువు పోతుందనే భ్రమలో చాలా మంది తల్లిదండ్రులు అపోహలకు గురవుతున్నారు. అవగాహన పెంచుకోండి.. జీవన ప్రమాణాలు రోజురోజుకు మారుతున్న తరుణంలో పిల్లల విషయంలో భార్యాభర్తలు ప్లానింగ్ చేసుకోవడం ముఖ్యం. చిన్న కుటుంబం చింతలేన్ని కుటుంబమనే నినాదంతో ముందుకుసాగాలి. కుటుంబ నియంత్రణలో ఎలాంటి అపోహలు లేకుండా మహిళలతో పాటు పురుషులు కూడా ముందుకు రావాలి. చదువుకున్న పురుషులు సైతం ఈ విషయంలో వెనుకడుగు వేస్తున్నారు. సమాజానికి మంచి చేయాలనే లక్ష్యంతో ముందుకు రండి.

# ఆన్‌లైన్ స్నేహమా.. ఆలోచించు మిత్రమా!

## స్నేహమంటూ నమ్మించి వ్యాపారిని బురిడీ కొట్టించిన యువతి

## రూ.33 లక్షలతో పరారీ..



**హైదరాబాద్ అక్షరం న్యూస్:**
కొత్త స్నేహితుల కోసం ఆన్‌లైన్‌లో వెతుకుతున్నారా నిండా మునగడం ఖాయం. ఫ్రెండ్‌షిఫ్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన వెబ్‌సైట్లు, యాప్‌లోకి వెళ్లి ముక్కూమొహం తెలియని వారితో స్నేహం చేస్తే అసలుకే మోసం వచ్చే అవకాశాలే ఎక్కువగా ఉంటాయని సైబర్ నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికే సైబర్‌నేరగాళ్లు ఉద్యోగాలు, స్టాక్ ట్రేడింగ్, పెండ్లిళ్లు, ఇన్సూరెన్స్, రుణాలంటూ వివిధ రకాలుగా నమ్మించి మోసం చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్‌మీడియా ఫ్లాట్‌ఫామ్స్‌పై ఫైండ్ న్యూ ఫ్రెండ్స్ ఇన్ ఆన్‌లైన్ అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. ఈ ప్రకటనలు చూసి కొందరు నిజమని నమ్మేస్తున్నారు. అందులోనూ అందమైన అమ్మాయిల ఫొటోలు పెట్టుకొని సైబర్‌నేరగాళ్లు పరిచయాలు చేసుకుంటున్నారు. స్నేహం పెరిగిన తరువాత అమ్మాయిల్లా మాట్లా డుతూ మోసాలకు తెరలేపుతున్నారు. మొదట్లో ఇలాంటి మోసాలు చాలా జరిగేవి. అయితే వీటిపై అవగాహన పెంగడంతో చాలా మంది ఆ స్నేహాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇటీవల తిరిగి ఈ తరహా మోసాలు ప్రారంభమ య్యాయి. 33 లక్షలు కొట్టేసింది..!మీర్‌పేట్‌కు చెందిన ఒక వ్యాపారి ఫేస్‌బుక్ బ్రౌజ్ చేస్తుండగా ఫైండ్ న్యూ ఫ్రెండ్ ఇన్ ఆన్‌లైన్ అనే ప్రకటన కన్పించింది. దానిని క్లిక్ చేయడంతో యాప్ డౌన్‌లోడ్ అయ్యింది. యాప్ డౌన్‌లోడ్ కాగానే రాశి పేరుతో ఒక యువతి కాంటాక్టు అయ్యింది. 15 రోజుల పాటు బాగానే మాట్లాడుకున్నారు. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య స్నేహం బలపడింది. ఆ తరువాత ఆ యువతి తనకు అర్జెంట్‌గా డబ్బు అవసరముందని, తన ఆస్తిని అమ్మకానికి పెట్టానని, దానిని అమ్మగానే డబ్బు ఇస్తానంటూ నమ్మించింది. వారం పది రోజులకోసారి డబ్బులు అడుగుతూనే మరోవైపు స్నేహం కొనసాగిం చింది. ఇలా 2024 ఆగస్టు నుంచి 2025 ఏప్రిల్ వరకు డబ్బులు అవసరమున్నాయంటూ నమ్మిస్తూ 8 నెలల్లో రూ. 33.12 లక్షలు కాజేసింది. అయితే డబ్బులు లేవనప్పుడల్లా యువతి అలిగినట్టు నటించడంతో ఎక్కడ స్నేహం కట్ చేస్తుందోనని భయపడిన బాధితుడు అడిగినప్పుడల్లా డబ్బులు ఇచ్చాడు. అయినా ఈ నగదు అప్పుగా ఇచ్చానని.. తిరిగి వస్తుందన్న భ్రమలో ఉన్నాడు. తీరా తీసుకున్న నగదు ఇవ్వాలని యువతిని కోరగా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసింది. ఈ విషయమై బాధితుడు ఆరా తీయగా పక్కా స్నేహం ముసుగులో నగదు కాజేసిందని గుర్తించి రాచకొండ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.


# భద్రత లేని భాగ్యనగరి.. కుటుంబంతో కలిసి స్వేచ్ఛగా బయటకు వెళ్లలేని పరిస్థితులు!

**భద్రతను గాలికొదిలిన సర్కారు**
**పూటకోచోట అఘాయిత్యాలు**
**కుటుంబంతో ఉన్న యువతిని వెంబడించి వేధించిన అకతాయిలు**
**'నన్నే నీ భర్తనుకో.. ఫోన్ నంబర్ ఇవ్వు' అంటూ భర్త ఎదుటే భార్యకు వేధింపులు.. బీరు బాటిళ్ల పట్టుకొని అటకాయింపు**
**బేగంపేట నుంచి రహ్మత్‌నగర్ వరకు వెంటపడి భర్తపై దాడి**
**ముగ్గురి అరెస్ట్ .. మధురానగర్ ఠాణాలో కేసు నమోదు**

**హైదరాబాద్ అక్షరం న్యూస్:**
నిన్నమొన్నటి దాకా మహిళలవైపు కన్నెత్తి చూడాలంటేనే వణికిన నగరం.. ఇప్పుడు ఆకతాయిల వేధింపులతో నిత్యం వార్తల్లో నానుతున్నది. షీ-టీముల నిఘా, పటిష్ట భద్రతావ్యవస్థతో మహిళల రక్షణకు కొత్త అర్థం చెప్పిన హైదరాబాద్.. ఇప్పుడు అభద్రతతో తల్లడిల్లుతున్నది. కుటుంబంతో కలిసి బయటకు వచ్చిన ఓ మహిళను ఆకతాయిలు వేధించారు. ఇంటివరకు వెంబడించారు. అడ్డొచ్చిన భర్తపై బీరుబాటిళ్లతో దాడి చేశారు. పోలీసులు వస్తారేమోనన్న జంకు లేదు. కుటుంబ సభ్యులున్నారన్న వెరపు లేదు. అంతా తమ రాజ్యం అన్నట్టే చెలరేగిపోయారు. చివరికి కుటుం బం ఫిర్యాదుతో ముగ్గురిని మధురానగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఆ ఆకతాయి మూకకు అంత ధైర్యం ఎక్కడినుంచి వచ్చింది? కామాంధులు బరితెగించేదాకా మన భద్రతావ్యవస్థ ఏం చేస్తున్నట్టు? ఏడాదిన్నరలో శాంతిభద్రతలు ఎందుకింతలా చట్టుబండలయ్యాయి? హత్యలు, అఘాయిత్యాలతో విశ్వనగరానికి రక్తపుమరకలెందుకు అంటుతున్నయ్? భాగ్యనగరి ఇలా అభద్రనగరిగా మారిపోయిందేమి?

హైదరాబాద్‌లో కామాంధులు బరితెగించారు. భర్త ఎదుటే భార్యను వేధించారు. 'నన్నే నీ భర్త అనుకో.. నీ ఫోన్ నంబర్ ఇవ్వు' అంటూ దారికి అడ్డంగా నిలబడి బీరు బాటిళ్లతో బెదిరించారు. భర్త, మరిది, ఆడపడుచుతో కలిసి పబ్‌కు వెళ్లి ఇంటికి తిరిగొస్తుండగా యువతిని వెంబడించారు. దౌర్జన్యానికి దిగి ఫోన్లతోపాటు బైక్‌ను లాక్కొని దాడికి పాల్పడ్డారు. బాధిత కుటుంబం డయల్ 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయడంతో ముగ్గురు కామాంధులను కటకటాల్లోకి నెట్టారు పోలీసులు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలుకు చెందిన ఒక యువతి (29) తన భర్త, మరిది, ఆడపడుచుతో కలిసి రహ్మత్‌నగర్‌లోని తమ బంధువుల ఇంటికి వచ్చారు. గురువారం సాయంత్రం ఆ యువతి తన భర్త, మరిది, ఆడపడుచు, తమ బంధువుల స్నేహితుడితో కలిసి బేగంపేటలోని క్లబ్-8 అనే పబ్‌కు వెళ్లారు. అనంతరం రాత్రి 11.40 గంటల సమయంలో పబ్ నుంచి బయటకు వస్తుండగా కామాంధులు అడ్డగించారు. తాను భర్తతో కలిసి వచ్చానని యువతి చెప్పగా.. 'నన్నే నీ భర్త అనుకో.. ఫోన్ నంబర్ ఇవ్వు' అంటూ వేధించారు. బీరు బాటిళ్లు చేతబట్టుకొని బెదిరించారు. బేగంపేట నుంచి రహ్మత్‌నగర్‌లోని ఇంటికొచ్చే వరకూ దారిపొడవు నా ఆ కామాంధులు వెకిలిచేష్టలతో వెంబడిస్తూ వేధించారు. అనంతరం యువతిని ఇంట్లో దిగబెట్టిన ఆమె భర్త.. తన స్నేహితుడ్ని డ్రాప్ చేయడానికి మాదాపూర్ వెళ్తుండగా.. ఆ ముగ్గురు వ్యక్తులు ఎస్ఆర్‌నగర్ మెట్రోస్టేషన్ వద్ద అడ్డగించి దాడికి పాల్పడ్డారు. వారు ప్రయాణించే బైక్‌తోపాటు ఫోన్లను బలవంతంగా లాక్కున్నారు. డయల్ 100 ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు. డీ సంపత్ (28), సందీప్ (28), ఉమేశ్ (28)లను అరెస్టు చేశారు.

కట్టుకున్నోడే కడతేర్చాడు! బీ పిల్లల్లేరని, ఆస్తి తగాదాలతో నిత్యం వేధింపులు.. తమకు సంతానం లేకపోవడంపై కుటుంబ సభ్యుల నుంచి సూటిపోటి మాటలు, దానికితోడు అన్నదమ్ములతో ఆస్తి తగాదాలు.. అన్నింటికీ భార్యే కారణమని భావించిన భర్త ఆమెను కడతేర్చాడు. ఇంట్లోనే ఉరివేసి తాళం వేసుకుని వెళ్లిపోయాడు. వారం తర్వాత తాళం పగులగొట్టిన పోలీసులకు ఇంట్లో కుళ్లిపోయిన స్థితిలో మృతదేహం లభ్యమైంది. ఈ ఘటనకు సంబంధించి సీఐ నీలం రవి, ఎస్ఐ సందీప్ తెలిపిన వివరాల ప్రకారం.. కొడిమ్యాలకు చెందిర అవుదుర్తి మహేందర్‌కు, గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన మమత(35)తో 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి పిల్లలు లేరు. ఉపాధి కోసం మమత, మహేందర్ కరీంనగర్‌లో అద్దెకు ఉంటున్నారు. గత సంవత్సరం కాలంగా అత్త, మామలు వజ్రవ్వ, లక్ష్మణ్, మరుదులు అనిల్, వెంకటేశ్‌లతో మమతకు వేధింపులు ఎక్కువయ్యాయి. మహేందర్ కూడా వారికి వంతపాడటం ప్రారంభించాడు. ఆస్తి తగాదాతోపాటు సంతానం లేదంటూ మానసికంగా వేధిస్తూ వచ్చారు. ఈ క్రమంలో మహేందర్ తన భార్యను చంపాలని నిర్ణయించుకుని, గత నెల 26న ఆమెను కొడిమ్యాలలోని తమ ఇంటికి తీసుకొచ్చాడు. ఇంట్లో తాడుతో



మెడకు ఉరి వేసి హత్య చేశాడు. సాయంత్రం మమత కనపడడం లేదంటూ వారి తల్లిదండ్రులకు సమాచారం అందించాడు. దీంతో గత నెల 28న కరీంనగర్‌లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో మమత తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. మహేందర్‌ను, అతని తల్లిదండ్రులను మమత గురించి నిలదీయగా దాటవేసే ప్రయత్నం చేశారు. అనుమానంతో శుక్రవారం కొడిమ్యాలలోని ఇంటి తాళాలు పగులగొట్టి చూడగా మమత మృతదేహం ఉన్నది. ఘటనా స్థలాన్ని డీఎస్పీ రఘుచందర్, సీఐ, ఎస్ఐ పరిశీలించి మృతదేహన్ని జగిత్యాల దవాఖానకు తరలించారు. మమత తల్లి రాచకొండ పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహేందర్‌తోపాటు వారి తల్లిదండ్రులు, ఇద్దరు తమ్ముళ్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ తెలిపారు.




మన దేశంలోనూ ఉమ్మడి గృహ రుణాలు పెరిగి పోతున్నాయి. కొత్త ఇల్లు కొనుక్కునేందుకు లేదా కట్టుకునేందుకు యువ దంపతులు, ముఖ్యంగా వేరు కాపురాలు పెట్టుకునే జంటలు ఈ తరహా గృహ రుణాలకు మొగ్గు...అయితే ఈ జాగ్రత్తలు తప్పనిసరి.. మన దేశంలోనూ ఉమ్మడి గృహ రుణాలు పెరిగి పోతున్నాయి. కొత్త ఇల్లు కొనుక్కునేందుకు లేదా కట్టుకునేందుకు యువ దంపతులు, ముఖ్యంగా వేరు కాపురాలు పెట్టుకునే జంటలు ఈ తరహా గృహ రుణాలకు మొగ్గు చూపుతున్నారు. అంతేకాదు ఇలాంటి రుణాలతో కుటుంబంపై కొంత భారం తగ్గుతుందని కొందరు.. బాధ్యతాయుతంగా వ్యవహరించ వచ్చని కొందరు భావిస్తుంటారు. అయితే ఈ రుణాల చెల్లింపు బాధ్యత ఒకరికి బదులు ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది తీసుకుంటారు. ఈ ఉమ్మడి గృహ రుణాల్లో అనేక సానుకూలతలతో పాటు ప్రతికూలతలూ ఉన్నాయి. అవేమిటంటే..అనుకూలతలు.. అధిక రుణ అర్హత: ఇద్దరి ఆదాయాలు కలపడంతో అధిక రుణ అర్హత ఏర్పడుడుతుంది. దాంతో ఖరీదైన ఇల్లు లేదా ఫ్లాట్ కొనుక్కోవడం తేలిక అవుతుంది.చెల్లింపు బాధ్యత: ఉమ్మడి గృహ రుణాల చెల్లింపు బాధ్యత ఒకరి కంటే ఎక్కువ మందిపై ఉంటుంది. దీంతో సమయానికి రుణ కిస్తీలు చెల్లించడాన్ని సహ దరఖాస్తుదారులు అందరూ బాధ్యతగా స్వీకరిస్తారు.అధిక అవకాశాలు: ఇద్దరు ముగ్గురి ఆదాయాలు స్పష్టంగా కనిపించడంతో బ్యాంకులు, గృహ ఫైనాన్స్ కంపెనీలు ఉమ్మడి గృహ రుణాల దరఖాస్తులను ఆమోదించే అవకాశాలు ఎక్కువ.పన్ను ప్రయోజనాలు.. ఉమ్మడిగా గృహ రుణం తీసునే అందరికీ సెక్షన్ 80సీ కింద, 24 (బీ) కింద పన్ను పయోజనాలు లభిస్తాయి.మహిళలకు తక్కువ వడ్డీ రేటు: ఫస్ట్ కో అప్లికెంట్ లేదా ప్రధాన అప్లికెంట్ మహిళలు అయి ఉంటే వడ్డీ రేటు కూడా కొద్దిగా తక్కువగా ఉంటుంది.ప్రతికూలతలు.. చెల్లింపు సమస్యలు: ఉమ్మడి గృహ రుణ ఈఎంఐల చెల్లింపు బాధ్యత అందరిపై సమానంగా ఉంటుంది. ఈ విషయంలో ఏ ఒక్కరు విఫలమైనా ఆ భారం మిగతా వారిపై పడుతుంది.క్రెడిట్ స్కోరుపై ప్రభావం: ఈఎంఐల చెల్లింపులో విఫలమైనా లేదా ఆలస్యమైనా అది ఉమ్మడిగా రుణం తీసుకున్న అందరి పరపతి స్కోరును దెబ్బతీస్తుంది. దాంతో భవిష్యత్‌లో ఏమైనా రుణాలు తీసుకోవాల్సి వస్తే, సమస్యలు వస్తాయి.రుణ సేకరణ సామర్థ్యం తగ్గిపోవడం: ఉమ్మడి గృహ రుణం చెల్లించడం సహ దరఖాస్తుదారులు అందరి బాధ్యత.ఈ బాధ్యత పూర్తయ్యే వరకు వీరికి ర వ్యక్తిగత రుణాలు పెద్దగా లభించవు.ఆర్థిక సవాళ్లు: ఇవి దీర్ఘకాలిక రుణాలు. వీటి చెల్లింపులు పూర్తయ్యే సరికి దాదాపు పాతిక, ముప్పై సంవత్సరాల సమయం పడుతుంది. ఈ లోపు ఉద్యోగాలు పోవడం, ఆర్థిక మాంద్యం, ఇతర సమస్యలు ఏర్పడితే చెల్లింపు సమస్యలు ఏర్పడి ఆర్థిక పరిస్థితులు తలకిందులయ్యే ప్రమాదం ఉంది.వివాదాలు న్యాయ సమస్యలు: ఈ రుణాల చెల్లింపునకు సంబంధించి సహ అప్లికెంట్స్ మధ్య చక్కటి సఖ్యత, సమన్వయం ఉండాలి. లేకపోతే వివాదాలు, కోర్టు కేసులు, అపోహాలు తలెత్తి మానవ సంబంధాలు దెబ్బతినే ప్రమాదం ఉంది.

# బిజినెస్

## కదంతొక్కిన సూచీలు

**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు కదంతొక్కాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలను 90 రోజులపాటు వాయిదా వేస్తూ తీసుకున్న నిర్ణయం మదుపరుల్లో ఉత్సాహాన్ని నింపింది. అమెరికా-చైనా దేశాల మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదిరినప్పటికీ పెట్టుబడిదారులు ఈ విషయాలను పట్టించుకోలేదు. కేవలం కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో ఇరు సూచీలు రెండు శాతం వరకు లాభపడ్డాయి. ఇంట్రాడేలో 1,600 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ వారాంతం ట్రేడింగ్ ముగిసేసరికి 1,310.11 పాయిం ట్లు లేదా 1.77 శాతం అందుకొని 75,157.26 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 429.40 పాయింట్లు లేదా 1.92 శాతం ఎగబాకి 22,828.55కి చేరుకున్నది.రూ.7.85 లక్షల కోట్లు పెరిగిన సంపద.. స్టాక్ మార్కెట్లు రివ్వున ఎగరడంతో మదుపరుల ఎగిరి గంతేశారు. వీరి సంపద రూ.7.85 లక్షల కోట్లు అధికమైంది. దీంతో బీఎస్ఈలో లిట్కస్టెన కంపెనీల మార్కెట్ విలువ రూ.7,85,135.29 కోట్లు ఎగబాకి రూ.4,01,67,468.51 కోట్ల(4.66 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది. సూచీల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అత్యధికంగా 2.33 శాతం లాభపడి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఎన్‌టీపీసీ, అదానీ పోర్ట్స్ షేర్లు లాభాల్లో ముగిశాయి.




దేశంలో పసిడి ధరలు పైపైకి చేరుతున్న వేళ, ఈరోజు కాస్త ఉపశమనం లభించింది. ఈ క్రమంలో ఆదివారం బంగారం, వెండి ధరలు స్థిరంగా ఉన్నాయి. అయితే గత వారం రోజుల్లో ఈ రేట్లు ఎలా పెరిగాయి, ఎంత పెరిగాయనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. గత కొన్ని రోజులుగా పైపైకి చేరిన బంగారం, వెండి ధరలకు కాస్తా బ్రేక్ పడింది. అంటే దేశవ్యాప్తంగా ఈరోజు (ఏప్రిల్ 13న) బంగారం, వెండి ధరలు స్థిరంగా ఉన్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం హైదరాబాద్, విజయవాడలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,670గా ఉంది. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.87,700గా ఉంది. మరోవైపు దేశరాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.95,820గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.87,850 స్థాయికి చేరుకుంది. ఈ క్రమంలో పసిడి ధర గత వారం రోజుల్లో రూ.5010 పెరగడం విశేషం. వెండి ధరలు కూడా..ఇదే గోల్డ్ రేట్లు ఏప్రిల్ 6న 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.90,660గా ఉండగా, ప్రస్తుతం ఏప్రిల్ 13న రూ.95,670 కలదు. అంటే వారం రోజుల్లో 5 వేల రూపాయలకుపైగా పుంజుకుంది. మరోవైపు ఇదే సమయంలో ఏప్రిల్ 6న వెండి ధరలు హైదరాబాద్, విజయవాడలో రూ. 1,03,000 ఉండగా, ప్రస్తుతం రూ.1,10,000కి చేరుకున్నాయి. అంటే సిల్వర్ కూడా బంగారం కంటే ఎక్కువగా 7 వేల రూపాయలు వృద్ధి చెందింది. ఈ నేపథ్యంలో వీటిపై పెట్టుబడులు చేసిన ఇన్వెస్టర్లు ఈ వారంలో మంచి లాభాలను దక్కించుకున్నారు.

ఎందుకు పెరుగుతున్నాయ్.. అంతర్జాతీయ మార్కెట్?లో నెలకొన్న అనిశ్చితి, డాలర్‌తో రూపాయి మారకం విలువ, గణనీయమైన డిమాండ్, మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు వంటి అనేక అంశాలు కలిసొచ్చి బంగారం ధరలను మరింత పెంచుతున్నాయి. వారంలోనే ఈ ధరలు ఏకంగా రూ. 5,010 పెరగడం అంటే నిజంగా పెద్ద విషయమని చెప్పవచ్చు ప్రస్తుతం భారత్‌లో పెళ్లిళ్ల సీజన్ మొదలవుతోంది. ఈ టైంలో బంగారం ధరలు పెరగడం సామాన్య ప్రజలకు షాకింగ్ న్యూస్ అని చెప్పవచ్చు. డిమాండ్ పెరగడంతో వీటి ధరలూ ఇకా పెరుగుతున్నాయి. వీటి ధరలు ఇంకా పైకి వెళ్లే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం



## కీర.. సమ్మర్ కూలర్

మనలో కీర దోసకాయ అంటే తెలియని వారుండరు. అయితే.. దానివల్ల ఒరగూరే ఆరోగ్య ప్రయోజనాల గురించి చాలా మందికి తెలియదనే చెప్పాలి. ప్రస్తుత వేసవి సీజన్ వచ్చేసింది. ఈ వేసవిలో కీరదోసకాయ తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..కీర.. సమ్మర్ కూలర్.. ఎర్రటి ఎండల్లో సహజంగానే దాహార్తిని తీర్చేవాటి వైపు మనసు లాగుతుంది. చల్లదనాన్నిచ్చే పండ్లు, పానీయాలు, ఆహారపదార్థాలు తీసుకోవాలనిపిస్తుంది. వాటన్నింటిలో అతి చవకైనది, అందరికీ అందుబాటులో ఉండేది కీరదోస. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు కీరను పచ్చిగా లేదా సలాడ్ల రూపంలో తీసుకునేందుకు ఇష్టపడతారు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా లభించే ఈ కీర... ఎక్కడైనా సరే, ఒక్కమాటలో చెప్పాలంటే... సమ్మర్ కూలర్...

మండే ఎండల్లో కీరదోస చూడగానే మనసును చల్లదనం చుట్టేస్తుంది. వేసవి తాపం తీరినట్టుగా అనిపిస్తుంది. పచ్చిగానే కాకుండా, కీరను సలాడ్‌గా లేదంటే చట్నీ చేసుకుని తినొచ్చు. ఎలా తిన్నా శరీరానికి కావాల్సిన నీరు, పోషకాలు పుష్కలంగా అందుతాయి. ప్రపంచవ్యాప్తంగా 9 కోట్ల 47 లక్షల టన్నుల కీర పండుతోందని లెక్కలు చెబుతున్నాయి. అత్యధికంగా పండిస్తున్న దేశాలలో చైనా మొదటి స్థానంలో ఉంది. 81.6 శాతం కీరదోస పంట ఒక్క చైనాలోనే సాగవుతోంది. ఆ తరువాతి స్థానాల్లో టర్కీ, రష్యా ఉన్నాయి. కీరదోసను మూడు వేల ఏళ్ల క్రితమే మనదగ్గర పండించారని చెబుతారు. భారత ఉపఖండంలో అతి పురాతన పంటగా దీనికి గుర్తింపు ఉంది. అయితే కొంతమంది పరిశోధకులు మాత్రం ఆఫ్రికా, ఈజిప్టు నుంచి ఇతర దేశాలకు విస్తరించిందని చెబుతారు.

ఎన్నో రకాలు... మామిడి, పుచ్చకాయల్లో అనేక రకాలున్నట్టే కీరదోస కాయల్లో కూడా అనేక రకాలున్నాయి. ఒక్కో దేశంలో ఒక్కో సైజులో లభిస్తాయి. కొన్ని చోట్ల పొడవుగా పొట్లకాయలా కనిపిస్తే, మరి కొన్నిచోట్ల చిన్నగా, దొండకాయల్లాగా ఉంటాయి. వాటిలో కొన్ని...విత్తనాల్లేని కీర: ఈ రకాన్ని 'ఇంగ్లీష్ కుకుంబర్' అని, 'సీడ్‌లెస్ కుకుంబర్' అని అంటారు. ఇందులో విచిత్రంగా విత్తనాలు ఉండవు. పొడవుగా, సన్నగా ఉంటాయి. మిగతావాటితో పోల్చితే కాస్త తియ్యగా ఉంటాయి. వీటిని పొట్టు తీయకుండానే తినొచ్చు. సలాడ్స్, శాండ్‌విచ్‌లోకి బాగుంటాయి. పర్షియన్ కీర: ఇవి చిన్నగా ఉంటాయి. ఐదారు అంగుళాల పొడవు పెరుగుతాయి. పొట్టు పలుచగా ఉంటుంది. సలాడ్స్‌లోకి, స్లైసెస్‌లాగా కట్ చేసుకుని తినడానికి బాగుంటుంది. వీటితో చట్నీ కూడా తయారుచేసుకోవచ్చు.

ఊరగాయ స్పెషల్: ఈ కీరను 'కిర్బీ కీరదోస' అని, 'పిక్లింగ్ కీర' అని పిలుస్తారు. ఇవి ఇంగ్లీష్ కుకుంబర్ కంటే చిన్నగా, కాస్త మందంగా ఉంటాయి. వీటిని ఊరగాయల తయారీకి ఎక్కువగా వాడతారు. లెమన్ కీర: పసుపు రంగులో ఉండే కీరదోస ఇది. కొద్దిగా నిమ్మరుచిని కలిగి ఉంటాయి. సలాడ్స్, సూప్స్‌లో వీటిని ఎక్కువగా వాడతారు. రీఫ్రెషింగ్ స్నాక్స్‌గానూ ఉపయోగిస్తారు.స్నేక్ కీర: ఈ రకాన్ని 'ఆర్మేనియన్ కుకుంబర్' అని, 'స్నేక్ కుకుంబర్', 'స్నేక్ మెలన్స్' అని... ఇలా రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. మిగతా కీరదోసలతో పోలిస్తే ఇవి రూపంలో, రుచిలోనూ భిన్నంగా ఉంటాయి. పొడవుగా, లేత ఆకుపచ్చ రంగులో... తియ్యగా, రీఫ్రెషింగ్ రుచితో ఉంటాయి. సలాడ్స్‌లో ఎక్కువగా వాడతారు.జపనీస్ కీర: సన్నగా, ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటాయి. కొద్దిగా స్వీట్ ఫ్లేవర్ ఉంటుంది. జపనీస్ వంటకాలలో, సలాడ్స్‌లో వాడతారు. రకరకాల డిషెస్‌లో గార్నిష్ కోసం ఉపయోగిస్తుంటారు.స్లైసెస్ కీర: ఈ కీరాను సలాడ్స్, బర్గర్స్, శాండ్‌విచ్‌లలో వాడతారు. తాజా రుచిని కలిగి, ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటాయి. 7 నుంచి 8 అంగుళాల వరకు పొడవు పెరుగుతాయి.విదేశీ రకం: బీట్ ఆల్ఫా కుకుంబర్... మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి దిగుమతి అయిన కీర రకం ఇది. ప్రపంచవ్యాప్తంగా ఈ కీరదోసకి మంచి గిరాకీ ఉంది. మీడియం సైజులో ఉంటాయి. స్వీట్‌గా, క్రంచీగా ఉంటుంది. సలాడ్స్‌లో విరివిగా వాడతారు. స్నాక్స్‌గానూ తీసుకుంటారు. పచ్చడి తయారుచేసుకోవడానికి ఈ రకం బాగా నప్పుతుంది.

గెర్కిన్ కీరా: చిన్నగా, క్రంచీగా ఉంటాయి. ప్రత్యేకంగా ఊరగాయ తయారీ కోసమే వాడతారు. 3 అంగుళాల వరకు పొడవు పెరుగుతాయి. పుల్లగా ఉండే చట్నీ తయారుచేసుకోవడానికి ఇవి బాగా పనికొస్తాయి.

## మధుమేహం ఉన్నవారు చెరుకురసం తాగొచ్చా..




షుగర్.. నియంత్రణలో లేకపోతే... మనిషిని దెబ్బతీసే వ్యాధుల్లో ఇదీ ఒకటి. అయితే.. ఈ మధుమేహం ఉన్నవారు చెరుకురసం తాగొచ్చా.. లేదా అన్నదానిపై వైద్య నిపుణులు స్పష్టత ఇస్తునంనారు. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం పదండి మరీ..మధుమేహం ఉన్నవారు చెరుకురసం తాగొచ్చా..చెరుకు రసం వల్ల ఎలాంటి ఆరోగ్యప్రయోజనాలు కలుగుతాయి? మధుమేహం ఉన్న వారు కూడా తీసుకోవచ్చా?సాధారణంగా ఎండాకాలంలో ఉపశమనం కోసం చెరుకు రసం తాగుతుంటాం. తాజా చెరుకు రసంలో కనీసం పదిహేను శాతం చక్కెర ఉంటుంది. చాలా తక్కువ మొత్తంలో పీచు పదార్థాలు ఉంటాయి. ఇందులో పాలిఫెనాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉండడం వల్ల చెరుకు రసం ఆరోగ్యానికి మేలు చేస్తుందని వింటుంటాం. అయితే అధిక శారీరక శ్రమ చేసేవారు, క్రీడాకారులు, కాలేయానికి సంబంధించిన అనారోగ్య కారణాలతో కొవ్వు పదార్థాలు తినకూడని వారందరూ శక్తి కోసం రోజూ చెరుకురసం తీసుకోవచ్చు. ఇందులో పొటాషియం ఉంటుంది కాబట్టి రక్తపోటు ఉన్నవారు అపుడప్పుడు తాగవచ్చు. అయితే ఒక్క గ్లాసు చెరుకురసంలో నాలుగైదు స్పూన్లకు మించి చక్కెర ఉంటుంది. కాబట్టి ఈ ద్రావకాన్ని తరచుగా తీసుకోవడం వల్ల బరువు పెరిగే అవకాశం ఎక్కువ. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు చెరుకు రసం తీసుకుంటే బ్లడ్ షుగర్ పెరుగుతుంది.ఉప్మా సాధారణంగా తెల్ల గోధుమ రవ్వ లేదా ఎర్ర గోధుమ రవ్వతో తయారు చేస్తారు. తెల్ల రవ్వను గోధుమల పైపొట్టు, పోషకాలు ఉండే జెర్మ్ భాగాన్ని తొలగించిన తరువాత మిల్లు పట్టడం ద్వారా తయారు చేస్తారు. ఈ భాగాలు తొలగించడం వల్ల మైదా పిండిలా అనిపిస్తుంది. ఈ తెల్ల గోధుమ రవ్వలో కూడా పిండి పదార్థాలు, కొద్దిగా ప్రొటీన్ తప్ప పెద్దగా విటమిన్లు, ఖనిజాలు మొదలైన పోషకాలు ఉండవు. ఎర్ర గోధుమ రవ్వ తయారీలో గోధుమ గింజలను నూకగా చేస్తారు. పోషకాలు ఉండే జెర్మ్ భాగం కూడా అలాగే ఉంటుంది కాబట్టి ఈ రవ్వలో పిండి పదార్థాలతో పాటు పీచు పదార్థాలు, వివిధ బీ విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి.తెల్ల గోధుమ రవ్వకంటే ఎర్ర గోధుమరవ్వ గ్లైసీమిక్ ఇండెక్స్ తక్కువ. అందుకే రక్తంలో గ్లూకోజు నియంత్రణకు కూడా ఈ గోధుమరవ్వే మంచిది. ఎప్పుడైనా ఓసారి ప్రత్యేక సందర్భాల్లో తెల్ల గోధుమ రవ్వ వాడినా తరచూ ఉప్మా తయారీకి ఎర్ర గోధుమరవ్వే సరైన ఎంపిక. ఇంకా రవ్వతో పాటు ఎక్కువ మొత్తంలో కూరగాయలు ఉపయోగిస్తే పీచు పదార్థాలు, విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి.

## సీనియర్ న్యాయవాది ఆళ్ల గురు ప్రసాదరావు మృతికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ సంతాపం...



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 4/ అక్షరం లీగల్ న్యూస్ – : అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ న్యాయవాది ఆళ్ల గురు ప్రసాద్ రావు భౌతిక కాయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జి వసంత్ పాటిల్, సందర్శించి నివాళులర్పించారు. జిల్లా జడ్జి తో పాటు కొత్తగూడెం అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, సీనియర్ న్యాయవాది పోసాని రాధాకృష్ణమూర్తి, సింగరేణి కాలరీస్ లీగల్ అడ్వైజర్ వెల్లంకి వెంకటేశ్వరరావు, చంద్ర నాగేంద్రబాబు, న్యాయవాదుల గుమస్తాలు కే.వెంకటేశ్వరరావు, రాజేష్ లు తదితరులు గురు ప్రసాదరావు కు నివాళు లర్పించారు.

## కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల యుగంధర్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 4 (అక్షరంన్యూస్)

హైదరాబాద్ లోని కర్మాంఘాట్ దగ్గర ఉన్న శుభం ప్యాలెస్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వ్యక్తిగత సహాయకుడు మురళి యొక్క నిశ్చితార్థ వేడుక కు హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులుడాక్టర్ తుమ్మల యుగంధర్ కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను కలిసిన తుమ్మల యుగంధర్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 4 (అక్షరంన్యూస్)

ఖమ్మంలోని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకముగా కలిసిన డాక్టర్ తుమ్మల యుగంధర్

## తల సేమియా వ్యాధిగ్రస్తులకు అండగా ఉంటాం...







ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 4 ( అక్షరంన్యూస్)

తలసేమియా పిల్లలు కోసం అనేక బ్లడ్ డొనేషన్ క్యాంపులు పెట్టి అనేకమందితో బ్లడ్ డొనేషన్ చేయించి తలసేమియా పిల్లలుకి అండగా ఉన్నా వి ఆర్ కన్స్ట్రక్షన్స్ ఎం రామ్ మోహన్ రావు , రైజింగ్ కిడ్స్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ టీ ప్రదీప్ కుమార్ , అనురాగ ఇంజనీరింగ్ కాలేజ్ హెచ్ వెంకటేశ్వర రావు లను ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రాఘవరం రెడ్డి అభినందించి బహుమతులు అందజేశారు .

ఈ సందర్భంగా బహుమతులు అందుకున్న వారు మాట్లాడుతూ తల సేమియా బాధితులను ఆదుకోవడమే తమ లక్ష్యమని అన్నారు . తల సేమియా వ్యాధిగ్రస్తులకు 15 రోజులకి రక్తం మార్పిడి చేయకపోతే వారి ప్రాణాలకి ప్రమాదం ఉంటుంది కావున తమ వంతుగా రక్తదానం చేస్తామని అనేకమంది తో రక్తదానం చేపిస్తామ్ అని అన్నారు . ఈ కార్యక్రమంలో



డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ , డాక్టర్ యలమంచిలి నాగమణి , డాక్టర్ కంభంపాటి నారాయణరావు , డాక్టర్ కె జగదీష్ బాబు , ఖలీగ్ తదితరులు పాల్గొన్నారు .

# కమ్యూనిస్టు యోధుడు 'గురుప్రసాదరావు'కు ఘన వీడ్కోలు

- భారీగా తరలివచ్చిన సిపిఐ శ్రేణులు, అభిమానులు.
- జనసందోహం నడుమ గురుప్రసాద్ అంతిమ యాత్ర.
- వైద్యవిద్యార్థుల పరిశోధనకు భౌతికకాయాన్ని మెడికల్ కళాశాలకు అప్పగింత.
- నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని, మంత్రి తుమ్మల.
- ఉత్తమ కమ్యూనిస్టు, మానవతావాది గురుప్రసాద్ : కూనంనేని.
- అమరనేతల ఆశలకు అనుగుణంగా నడుచుకోవాలి : తుమ్మల.







భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 4 / అక్షరం న్యూస్ – : సిపిఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు యోధులు, కొత్తగూడెం ప్రాంతానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఆళ్ల గురుప్రసాద రావుకు సిపిఐ, ప్రజాసంఘాల శ్రేణులు, అభిమానులు, న్యాయవాదులు ఘన వీడ్కోలు పలికారు. 93 ఎడ్ల గురుప్రసాద్ వృద్ధాప్యంతో బాధపడుతూ విశాఖపట్నంలోని తన బంధువుల గృహంలో మృతి చెందాగా అయన భౌతికకాయాన్ని ఆదివారం పార్టీ శ్రేణులు, ప్రజల సందర్శనార్థం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'కు తరలించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్యవర్గ సభ్యులు బి అయోధ్యతో పాటు పలువురు ప్రముఖులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వై ఉదయ్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో కూనంనేని మాట్లాడారు. గురుప్రసాద రావు ఉత్తమ కమ్యూనిస్టు అని, తన తుది శ్వాస వరకు ప్రజా సేవకే అంకితమయ్యారని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించారని, ఈ ప్రాంతంలో పార్టీ నిర్మాణం, విస్తరణకు శక్తివంచన లేకుండా కృషి చేశారని, అనేక మందిని నాయకులుగా తీర్చిదిద్ది కమ్యూనిస్టు పార్టీకి అందించారన్నారు. న్యాయవాదిగా పేదలపక్షం వహించాడని, మానవతా వాదిగా నిస్వార్థంగా పేదవర్గాల సేవలందించాడని, అయన మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కొత్తగూడెం, పరిసర మండలాల్లో రాజాకీయాలను ప్రభావితం చేసిన వ్యక్తి గురుప్రసాద్ అని, ప్రజాఉద్యమాలతో కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను, జిల్లా ప్రతిష్టను పెంచిన వ్యక్తి గురుప్రసాద్ అని, ఎలాంటి పదవులను ఆశించకుండా కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు కృషి చేశారని, అయన మృతి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలను తీరని లోటని, అమర నేతల ఆశయాల సాధన దిశగా ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు. అనంతరం శేషగిరిభవన్ నుంచి కొత్తగూడెం వైద్య కళాశాల వరకు జనసందోహం నడుమ అంతిమయాత్ర జరిగింది. కుటుంబ సభ్యుల కోరిక మేరకు గురుప్రసాద్ భౌతికకాయాన్ని వైద్యవిద్యార్థుల పరిశోధన నిమిత్తం కొత్తగూడెం వైద్య కళాశాలకు అప్పగించారు. నివాళు లర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మున్నా లక్ష్మీకుమారి, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, తాటి వెంకటేశ్వర్లు, పాకలపాటి పెద్దబ్బాయి, ప్రముఖ వైద్యులు రమేష్ బాబు, రామ్మోహనరావు, పట్టాభి, లాయర్స్ అసోసియేషన్ నాయకులు లక్కినేని సత్యనారాయణ, రాధాకృష్ణ, కోటం రాజు, ఎల్లంకి వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, జి వీరాస్వామి, వి మల్లికార్జున్ రావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వి పూర్ణదందర్ రావు, కందుల భాస్కర్, భూక్యా దస్రు, గెడ్డాడు నగేష్, కొమారి హన్మంతరావు, మునిగడప వెంకటేశ్వర్లు, రాహుల్, ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, కె రత్నకుమారి, సిపిఎం నాయకులు లిక్కి బాలరాజు వున్నారు.





# పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా సిరిసిల్ల పట్టణ బిజెపి అధ్యక్ష పదవి "ఎన్నిక"

**-అసంతృప్తి వ్యక్తం చేసిన మాజీ బిజెపి కౌన్సిలర్ బొల్గం నాగరాజుగౌడ్**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మే 4 (అక్షరం న్యూస్): బిజెపి పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడి ఎన్నిక జరిగిందని జిల్లా పట్టణ పదవ వార్డు మాజీ బిజెపి కౌన్సిలర్ బొల్గం నాగరాజ్ గౌడ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ మాట్లాడుతూ నేను గత ఆరు,ఏడు సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ కోసం అలుపెరుగని సైనికులా పనిచేస్తున్నాననీ పార్టీ పదవుల ఎంపికలో మీరు అనుసరించిన ధోరణి పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానని అన్నారు. సిరిసిల్ల మున్సిపాలిటీ పదో వార్డ్ కౌన్సిలర్ గా బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా గీతా సెల్ రాష్ట్ర కన్వీనర్ గా సేవలందించిన నాకు కనీస గుర్తింపు కూడా ఇవ్వకుండా పార్టీ అధ్యక్ష పదవి కోసం నేను వేసిన నామినేషన్ను పరిగణలోకి తీసుకోకుండా పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి పదవులు కట్టబెడుతూ పార్టీ కోసం పనిచేస్తున్న సీనియర్లను అవమాన పరుస్తూ పార్టీ సిద్ధాంతాలను నియమాలను పాటించకుండా ఈ ఎన్నిక జరిగిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ అధ్యక్ష పదవి కోసం నియమించబడ్డ సంస్థాగత ఎన్నికల అధికారి వద్ద 11 మంది నామినేషన్ వేయగా అందులో ముగ్గురికి 45 సంవత్సరాలు దాటాయని అనే నిబంధన తో ఆ మూడు నామినేషన్లను తిరస్కరించారు. మరి మిగతా ఎనిమిది నామినేషన్లు కాదని అసలు నామినేషన్ వేయని తొమ్మిదో అభ్యర్థికి పదివి ఎలా కట్టబెట్టారనీ ప్రశ్నించారు. కనీసం క్రియాశీల సభ్యత్వం కూడా లేని దుమాల శ్రీకాంత్ అనే వ్యక్తికి ఈరోజు పార్టీ అధ్యక్ష పదవి కట్టబెట్టి పార్టీ నియమాలు ఉల్లంగించారనీ మండిపడ్డారు. దీన్నిబట్టి చూస్తే పార్టీలో కష్టపడి పనిచేసే వారికి స్థానం లేదని మీరు చెప్పక నే చెప్తున్నారనీ అర్థమైంది. కేవలం ధన బలం రాజకీయ లాబీయింగ్ తోటే పదవులు పంచ్చ బడుతాయని ఈ నియామకం ద్వారా తేటతెల్లమైందని అన్నారు. పార్టీ కోసం అహర్నిశలు రాత్రింబవళ్లు పనిచేస్తున్న కార్యకర్తలకు మీరు ఇచ్చే గౌరవం ఇదేనా అని ఆక్రోషం వెళ్లగక్కారు. ఇలా అయితే పార్టీ భవిష్యత్తులో మనుగడ సాధిస్తుందా అని ప్రశ్నించారు. గత ఆరు, ఏడు సంవత్సరాలుగా పార్టీ ఏ పిలుపు ఇచ్చిన ఏ కార్యక్రమాన్ని నిర్వహించిన ముందుండి క్రియాశీలకంగా పాల్గొని పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేశానని నాతో పాటు నన్ను నమ్ముకున్న కార్యకర్తలకు కూడా భరోసా కల్పిస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపుతూ ముందుకు వెళ్లాననీ అన్నారు. నేను ఇన్చార్జిగా ఉన్న బూతుల్లో 90 శాతం పోలింగ్ నమోదయాల చేసి ముందు వరుసలో ఉన్నానని గత ఎంపీ ఎన్నికల్లో నేను ప్రాతినిధ్యం వహిస్తున్న బూతుల్లో బిజెపికి అత్యధికంగా ఓట్లు రావడం జరిగిందనీ రికార్డు స్థాయిలో పార్టీ సభ్యత్వ నమోదు చేసి కేంద్రమంత్రి బండి సంజయ్ గారిచే సన్మానాన్ని పొందాననీ ఇదే నా పనితనానికి నిదర్శనం. ఇవేవీ గుర్తించకుండా కేవలం ఏకపక్షంగా మీరు తీసుకున్న నిర్ణయం నన్ను చాలా బాధ కలిగించిందని అన్నారు. ఇతర రాజకీయ పార్టీలు లాగా బిజెపి కాదని కేవలం కష్టపడి పని చేసిన వారికే పదవులు దక్కుతాయని బలంగా నమ్మిన వ్యక్తినని మన జాతీయ నాయకత్వం కూడా అదే సిద్ధాంతాన్ని పాటిస్తుంది. ఒక ఛాయ్ వాలాను, ప్రధానమంత్రిని చేసిన ఘనత బిజెపి, ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత, కూడా మన బిజెపి దే కానీ ఇంతటి చరిత్ర ఉన్న బిజెపిలో ఈరోజు పార్టీ పదవుల పంపకాల్లలో ధన బలం ఉన్నవారికి రాజకీయంగా లాబియింగ్ చేసే సామర్థ్యం చేసే వారికి పట్టణ అధ్యక్ష పదవి కట్టపెట్టి పార్టీ కోసం పనిచేసే నాలాంటి కార్యకర్తలకు ఈ నిర్ణయం తీవ్ర అసంతృప్తికి గురి చేసింది. మీరు ఎంపిక చేసిన వ్యక్తి యొక్క ప్రొఫైల్ సమాజంలో ఏ విధంగా ఉందో అందరికీ తెలుసు. ఒంటెద్దు పోకడతో మీరు చేసిన నియామకాన్ని వెంటనే రద్దు చేసి పార్టీ కోసం పని చేసే వారికి పట్టణ అధ్యక్ష పదవి ఇస్తారని ఆశిస్తున్నాను.

# పుష్ప అలంకరణ వేడుకకు హాజరైన చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్




ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 4 /తల్లాడ (అక్షరంన్యూస్)

నూతన వస్త్రాలంకరణ మహోత్సవం తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్టు గొడ్ల బాబురావు ఉమారాణిల కుమార్తె సృజన,నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం వారి కుమారుడు నవదీప్ కు పంచకట్టు వేడుక ఆదివారం అన్నారుగూడెం గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపంలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్‌హాజరై వారిని అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఉన్నతమైన స్థితిలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సుతకని జైపాల్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, నీలాద్రి డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్,జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి, కటిక కిరణ్ కుమార్,సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వర్లు, రామంజవరం మాజీ సర్పంచ్ శీలం కోటిరెడ్డి,పొన్నం కృష్ణయ్య, నరేష్,కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన.. మానసా నాని

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 4 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి : రేజర్ల గ్రామానికి చెందిన కాసర్ల రాంబాబు మనవడు అన్నప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన మానసా నాని . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.



## మార్కెట్ చైర్మన్ ను పరామర్శించిన ఎంపీ రఘురాం రెడ్డి..


ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 4 (అక్షరంన్యూస్)

రఘునాధ పాలెం:జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు తండ్రి పిచ్చయ్య ఇటీవల మరణించగా.. వారి స్వగ్రామం వీ.వెంకటాయపాలెం గ్రామానికి వెళ్లి..

ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ కాపా ఆదినారాయణ, కిలారు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.



## రాత్రి పడుకునే ముందు ఈ పనులు చేస్తే హాయిగా నిద్రపోతారు..



ఈ మధ్య కాలంలో చాలా మంది నిద్రలేమి సమస్యతో ఎక్కువగా బాధపడుతున్నారు. దీని వల్ల పలు అనారోగ్య సమస్యలు కూడా వస్తాయి. ఇందుకు కారణం మన జీవనశైలి కూడా కావొచ్చు. కాబట్టి, మనం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రశాంతమైన నిద్ర కూడా చాలా ముఖ్యం. మంచి నిద్ర మీ మానసిక, శారీరక ఆరోగ్యానికి చాలా అవసరం. మీరు రాత్రిపూట సరిగ్గా నిద్రపోకపోతే మీ దినచర్యలో కొన్ని మార్పులు చేసుకోవడం మంచిది. కాబట్టి, అవెంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**నిర్ణీత సమయంలో పడుకోండి**

మీ శరీరానికి ఒక నిర్దిష్ట దినచర్య చాలా అవసరం. క్రమం తప్పకుండా, ప్రతి రోజు ఒకే సమయంలో పడుకోవడం, నిద్రలేవడం అలవాటు చేసుకోండి.

స్క్రీన్ సమయాన్ని పరిమితం చేయండి

పడుకునే ముందు మొబైల్ ఫోన్, టీవీ లేదా ల్యాప్‌టాప్ ఉపయోగించడం వల్ల నిద్ర హార్మోన్ అయిన మెలటోనిన్ ప్రభావితం అవుతుంది. పడుకునే ముందు పుస్తకం చదవడం లేదా డైరీ రాయడం వల్ల మీకు నిద్ర బాగా పడుతుంది.

**విశ్రాంతి వాతావరణాన్ని సృష్టించండి**

మంచి నిద్ర కోసం ప్రతిరోజు లైట్లు ఆఫ్ చేసి పడుకోండి. అలాగే, మృదువైన సంగీతాన్ని కూడా వినవచ్చు. ఇలా చేయడం వల్ల ప్రశాంతంగా నిద్రపోతారు. ఈ రకమైన వాతావరణం మీ మెదడుకు విశ్రాంతి, నిద్ర సమయం అని సంకేతాలు ఇస్తుంది.


**పగటిపూట ఎక్కువగా నిద్రపోకండి**

పగటిపూట కొద్దిసేపు పడుకోవడం ఆరోగ్యానికి మంచిదే. కానీ, ఎక్కువసేపు లేదా తప్పుడు సమయంలో నిద్రపోవడం వల్ల రాత్రిపూట మీ నిద్రపై ప్రభావం పడుతుంది. కాబట్టి, పగటి నిద్రను సరిగ్గా ప్లాన్ చేసుకోండి.

**కెఫిన్ కు దూరంగా ఉండండి**

కెఫీన్ మీ ఏకాగ్రత, శక్తిని పెంచుతుంది. కాబట్టి, నిద్రపోయే ముందు టీ, కాఫీ, ఎనర్జీ డ్రింక్స్ వంటివి తాగకపోవడమే మంచిది.

## రోడ్డు పక్కన జ్యూస్ తాగుతున్నారా..



తెలిస్తే షాక్ అవుతారు..వేసవిలో చాలా మంది ఎక్కువగా ఫ్రూట్ జ్యూస్ లను తాగుతుంటారు. ఎందుకంటే, ఇవి శరీరానికి ఎంతో ఉపశమనం కలిగిస్తాయి. అంతేకాకుండా, అవసరమైన పోషకాలను కూడా అందిస్తాయి. పుచ్చకాయ, మామిడి, ద్రాక్ష, నారింజ, ఇతర పండ్ల రసాలను కూడా ఈ సీజన్‌లో ఎక్కువగా తీసుకంటారు. అయితే, చాలా మంది ఎక్కువగా రోడ్డు పక్కన అమ్మే జ్యూస్ లను తాగుతుంటారు. కానీ, అలా రోడ్డు పక్కన ఉన్న ఫ్రూట్ జ్యూస్ తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**కడుపు సంబంధిత సమస్యలు**

రోడ్డు పక్కన ఉన్న ఫ్రూట్ షాప్‌లో జ్యూస్ తాగితే వాటి వల్ల కడుపు సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే, రోడ్డుపై వెహికిల్స్ అదే పనిగా తిరుగుతుంటాయి. దాని నుండి వచ్చే దుమ్ము, ధూళి పక్కనే ఉన్న ఫ్రూట్స్‌పై పడే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, షాప్ నిర్వహకులు ఏ మాత్రం పరిశుభ్రత లేకుండా, నాణ్యత లేకుండా కూడా జ్యూస్ తాయారు చేసే అవకాశం ఉంటుంది. వాటిని మనం తీసుకోవడం వల్ల మోషన్స్, ఇన్‌ఫెక్షన్‌లు వచ్చే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, రోడ్డు పక్కన ఉన్న షాప్‌లో జ్యూస్ తాగేటప్పుడూ జాగ్రత్తగా ఉండండి.

**జాగ్రత్తగా ఉండాలి**

వేసవిలో ఇటువంటి సున్నితమైన విషయాలను నిర్లక్ష్యం చేయడం వల్ల డీహైడ్రేషన్, ఎలక్ట్రోలైట్ అసమతుల్యత లేదా తీవ్రమైన సమస్యలు వస్తాయి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఇది ప్రమాదకరం. అలాగే, పేగు సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి.

## చిన్నారి ఆరాధ్య నుఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 4 తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం-అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన మర్శకట్ల బాబురావు-ఇందిర మనుమరాలు చి"ఆరాధ్య రెండవ పుట్టినరోజు వేడుక మరియు రెండవ మనుమరాలు చి "కడలి అన్నప్రాసన వేడుకలో చిన్నారులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చిన్నారులను ఆశీర్వదించారు.సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం శ్రీను,జిల్లా టిఆర్ఎస్ నాయకులు దిరిశాల దాస్ రావు,జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి,ఈ కార్యక్రమంలో సత్తుపల్లి సొసైటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,తల్లాడ మండలం కాంగ్రెస్ నాయుకులు, గ్రామ నాయుకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఘనంగా నేలకొండపల్లి హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**27 ఏండ్ల అనంతరం ఆత్మీయ కలయిక ..**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 4 (అక్షరంన్యూస్)

నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1993-1998 మధ్యకాలంలో 6 నుండి 10 తరగతి చదువుకున్న బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నేలకొండపల్లి బౌద్ధ స్తూపం పార్కు నందు ఘనంగా నిర్వహించారు. 27 ఏళ్ల అనంతరం కలుసుకున్న ఆత్మీయ మిత్రులు అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆట పాటలతో గడిపారు. పసందైన వంటకాలతో సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా నాడు బోధించిన గురువులను ఘనంగా సత్కరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని పూర్వ విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి జ్యూట్ బ్యాగులను గిఫ్టులుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజు ఉపాధ్యాయలు విజయరాజ్ ధనమూర్తి జార్జ్ రషీద్ భాస్కర్రావు ప్రభాకర్ ఝాన్సీ మేడం రాగలత ఆశ సుధా టీచర్లు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గెట్ టు గెదర్ నిర్వహణ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం (జర్నలిస్ట్ ) కాశీబోయిన శ్రీనివాస్ రామవరపు నాగరాజు దేవరశెట్టి మురళి శ్రీకాంత్ షావలి (పాషా ) నాగరాజు ( కానిస్టేబుల్) కాల్వ సుజాత శైలజ విజయలక్ష్మి పేరాల నాగమణి భవాని జి శిరీష లక్ష్మి వెలగపూడి శేఖర్ కే శిరీష రఘునాథ్ ఖాజా నసీరుద్దీన్ సామల వెంకటేశ్వర్లు గౌస్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రహారం అండర్ రైల్వే బ్రిడ్జి పనులు ప్రారంభం కానుండడంతో.. ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన స్థానిక రైతులు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 4 (అక్షరంన్యూస్)

ఖమ్మం: ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో నగరంలోని సీతారాంపురం - అగ్రహారం రైల్వే అండర్ బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. 15 రోజుల కిందట ఎంపీ అగ్రహారం వెళ్లి..స్వయంగా పరిశీలించి, అక్కడి పరిస్థితి వివరాలు తెలుసుకున్నారు. వెంటనే స్పందించి రైల్వే జీఎంను స్వయంగా కలిసి వివరించడంతో.. వెంటనే పనులు ప్రారంభిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా.. ఆదివారం క్యాంపు కార్యాలయానికి స్థానిక రైతులు వెళ్లి ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, బెల్లం శ్రీనివాస్, మందడి బ్రహ్మారెడ్డి, బొమ్మిశెట్టి రమేష్, అప్పి రెడ్డి, నర్ల శ్రీను, వెంకటేశ్వర్లు, సతీష్, వీరా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రోదయం

## అనన్య నాగళ్లచే వింధ్య గోల్డ్ బార్ ఛాలెంజ్ ఈవెంట్ లాంచ్



అనన్య నాగళ్లచే వింధ్య గోల్డ్ బార్ ఛాలెంజ్ ఈవెంట్ లాంచ్ హైదరాబాద్‌లోని ఇన్‌ఓర్బిట్ మాల్‌లోని మెయిన్ ఆట్రియంలో వింధ్య గోల్డ్ బార్ ఛాలెంజ్ ఈవెంట్ అట్టహాసంగా జరిగింది. హైదరాబాద్‌లోని ఇన్‌ఓర్బిట్ మాల్‌లోని L-2 మెయిన్ ఆట్రియంలో వింధ్య గోల్డ్ బార్ ఛాలెంజ్ ఈవెంట్ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నటి అనన్య నాగళ్ల హాజరై, ఈవెంట్‌కు మరింత ఆకర్షణను జోడించారు. గోల్డ్ బార్ ఛాలెంజ్ అనేది బలం, నైపుణ్యాన్ని పరీక్షించే ఒక ఆట, ఇందులో పాల్గొనేవారు నిర్ణీత సమయంలో ఒక చేతితో లాక్ చేయబడిన బాక్స్ నుండి బంగారు బార్‌ను బయటకు తీయాలి. ఈ ఈవెంట్‌లో పాల్గొన్నవారు తమ నైపుణ్యాలను ప్రదర్శించి, ఉత్సాహంగా పోటీపడ్డారు. విజేతలకు నగదు బహుమతులు, ఆకర్షణీయమైన బహుమానాలు లేదా ఇతర ప్రత్యేక బహుమతులు అందుకున్నారు.అనన్య నాగళ్ల మాట్లాడుతూ, "ఈ గోల్డ్ బార్ ఛాలెంజ్ ఈవెంట్ చాలా ఉత్తేజకరంగా ఉంది. పాల్గొనేవారి ఉత్సాహం, నైపుణ్యం చూసి ఆనందంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపడమే కాక, వినోదాన్ని కూడా అందిస్తాయి," అని అన్నారు.

## ఇర్ఫాన్ తనయుడు కన్నీటి పర్యంతం..



బాలీవుడ్ దివంగత నటుడు ఇర్ఫాన్ ఖాన్ కుమారుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు బాబిల్ ఖాన్ 'ఖాలా'తో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చిన బాబిల్ తాజాగా ఇన్‌స్టా వేదికగా షేర్ చేసిన కొన్ని వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. బాలీవుడ్‌లో ఉండే పరిస్థితులను అతడు ఆ వీడియోల్లో బయటపెట్టాడు. పరిశ్రమకు చెందిన అర్జున్ కపూర్(), అనన్యపాండే , షనయా కపూర్ వంటి వారి తీరును ఎండగట్టాడు. పని చేయడానికి బాలీవుడ్ మంచి ప్రదేశం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. "అందరితో ఒక విషయాన్ని షేర్ చేసుకోవాలనుకుంటున్నా. ఈ పరిశ్రమలో అర్జున్, అనన్య, షనయాతో పాటు పరిశ్రమతో సంబంధం లేకుండా బయట నుంచి వచ్చిన అర్జిత్‌సింగ్ వంటి వారు చాలామంది ఉన్నారు. ఈ ఇండస్ట్రీ ఎంతో అమర్యాదకరంగా ఉంటుంది. ఇప్పటి వరకూ నేను చూసిన వాటిల్లో అత్యంత నకిలీ పరిశ్రమ ఇదే. ఇండస్ట్రీ బాగుండాలని కోరుకునే వారు కొంతమంది మాత్రమే ఉంటారు. నేను మీకు ఎన్నో విషయాలను తెలియజేయాలనుకుంటున్నా" అంటూ బాబిల్ కన్నీటి పర్యంతమయ్యాడు.ఈ వీడియోను ఇన్‌స్టాలో షేర్ చేసి కొద్ది సేపటికి డిలీట్ చేశాడు. అంతే కాకుండా, బాలీవుడ్ గురించి మాట్లాడిన వీడియోలన్నింటినీ డిలీట్ చేసి.. తన ఖాతాను డీయాక్టివేట్ చేశాడు. అయితే, అప్పటికే బాబిల్ షేర్ చేసిన వీడియో వైరల్‌గా మారింది. బాలీవుడ్‌లో అతడిని ఎవరో తీవ్రంగా ఇబ్బంది పెట్టారని.. అందుకే ఇంతలాబాధపడుతున్నాడనిసోషల్‌మీడియాలో పోస్ట్‌లు పెడుతున్నారు.

## చెన్నైపై గెలుపు తర్వాత సెలబ్రేట్ చేసుకోని విరాట్ కోహ్లీ..

### నెట్టింట్ ట్రోల్స్



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూ రు చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరిగిన ఉత్కంఠ మ్యాచ్‌లో ఆర్‌సీబీ కేవలం రెండు రన్స్ తేడాతో విజయం సాధించింది. ఈ సీజన్‌లో అత్యంత రసవత్తర విజయాల్లో నిలిచిన వాటిలో ఈ మ్యాచ్ కూడా ఒకటి. ఇంతటి విజయం తర్వాత కూడా ఆర్‌సీబీ స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ మాత్రం సెలబ్రేట్ చేసుకోలేదు. గెలుపు తర్వాత కోహ్లీ నిశ్శబ్దంగా మైదానం వీడిన దృశ్యాలు అభిమానుల్లో ఆందోళన రేకెత్తించాయి. ఆ తర్వాత ఒంటరిగా కూర్చున్న సన్నివేశాలతో సోషల్ మీడియాలో ట్రోల్స్ మొదలయ్యాయి.

### అభిమానుల కామెంట్స్

సాధారణంగా సరదాగా ఉండే కోహ్లీ ఈసారి ఎందుకు మౌనంగా కనిపించాడు. ఈ ప్రశ్న అభిమానులతో పాటు నెటిజన్లను కూడా తొలిచేస్తోంది. గెల్చిన తర్వాత విరాట్ కోహ్లీ మాత్రం సంతోషంగా కనిపించలేదు. కెమెరాలు అతన్ని మైదానం నుంచి నిశ్శబ్దంగా నడిచి వెళుతున్న విధానాన్ని చిత్రీకరించాయి. అందుకు సంబంధించిన వీడియో చూసిన అభిమానులు ఏమైంది విరాట్? ఈ రోజు పూర్తిగా వేరే మూడ్‌లో కనిపించావని ఓ అభిమాని ప్రశ్నించాడు. మరొకరు అతన్ని ఎవరో బాగా హర్ట్ చేశారని, ఇంత బలమైన వ్యక్తిని కూడా బ్రేక్ చేయడం ఎలా సాధ్యమని ఇంకొకరు పేర్కొన్నారు.

# జగదేక వీరుడు అతిలోక సుందరి బ్లాక్ టికెట్ రికార్డ్..

### రూ.6.50 టికెట్ రూ.210కి





చిరంజీవి, శ్రీదేవి ప్రధాన పాత్రలలో రాఘవేంద్రరావు తెరకెక్కించిన అద్భుత చిత్రం జగదేక వీరుడు అతిలోక సుందరి. ఈ చిత్రాన్ని ఎన్నిసార్లు చూసిన బోర్ అనేది రాదు. ఈ మూవీ రిలీజ్ అయ్యి ఈ నెల 9 నాటికి 35 ఏళ్లు పూర్తి కానున్న సందర్భంగా రీ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా చిత్రానికి సంబంధించి ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. 1990 మే 9న విడుదలైన 'జగదేక వీరుడు అతిలోక సుందరిస చిత్రం అప్పట్లో బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి ప్రభంజనం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తెలుగు సినిమా చరిత్రలో ఒక క్లాసిక్‌గా నిలిచిన ఈ సినిమా విడుదలైన మొదటి రోజు మధ్యాహ్నం ఆటకే, కేవలం రూ. 6.50 విలువైన టికెట్‌ను బ్లాక్ మార్కెట్‌లో ఏకంగా రూ. 210కి కొనుగోలు చేశారట.

అప్పట్లో అంత రేటు పెట్టి ఆ సినిమా టిక్కెట్ బ్లాక్‌లో కొన్నారంటే ఈ సినిమా సృష్టించిన ప్రభంజనం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. చిత్రంలో చిరంజీవి రాజు అనే టూరిస్ట్ గైడ్‌గా కనిపించగా, శ్రీదేవి ఇంద్రలోకం నుంచి భూలోకానికి వచ్చిన దేవకన్య ఇంద్రజ పాత్రలో కనిపించి ప్రేక్షకులని మైమరిపించేసింది. అమ్రిష్ పురి, అల్లు రామలింగయ్య, కన్నడ ప్రభాకర్, బ్రహ్మానందం, తనికెళ్ల భరణి, రామిరెడ్డి, బేబీ షాలిని, బేబీ షామిలి వంటి దిగ్గజ నటులు కీలక పాత్రల్లో నటించి ప్రేక్షకులని మంత్రముగ్ధులని చేశారు. చిత్రంలో 'దినక్కుతా' అనే పాట గురించి అశ్వనీదత్ మాట్లాడుతూ .. 'ఈ పాటను షూట్ చేసే టైంకి చిరంజీవి 106 డిగ్రీల జ్వరంతో బాధ పడుతున్నట్టు తెలియజేశారు. ప్రతి షాట్ బ్రేక్ సమయంలో, చిరంజీవి శరీరాన్ని ఐస్ ప్యాక్డ్ బట్టలతో చుట్టి చల్లపరిచే వాళ్లమని అన్నారు. శ్రీదేవి కాల్ షీట్లు మాకు చివరి రెండు రోజులు మాత్రమే ఉన్నందున ఆయన ఆ పాట కోసం ఎంతో కష్టపడ్డారని చెప్పుకొచ్చారు. ఆమె వేరే మూవీ షూటింగ్ కోసం ఒకటిన్నర నెలలు విదేశాలకి వెళాల్సి రావడం, రెండు రోజుల్లోనే ఒక సెట్‌లో షూటింగ్ పూర్తి చేయాల్సి ఉండడం వలన చిరంజీవి అంత రిస్క్ చేసి షూటింగ్ చేశారు. షూటింగ్ తర్వాత చిరంజీవి గారిని వెంటనే విజయ ఆసుపత్రిలో చేర్పించాం. 15 రోజుల తర్వాత ఆయన డిశ్చార్జ్ అయ్యారు అని అశ్వినీదత్ అన్నారు. అప్పట్లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో, ఎక్కడా రాజీ పడకుండా సి. అశ్వినీదత్ ఈ చిత్రాన్ని వైజయంతీ మూవీస్ పతాకంపై నిర్మించారు.

# రిలీజ్ డేట్ ఎప్పుడు బాస్.. దర్శకుడిని ఆడుకున్నారు...




నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'తమ్ముడు' . లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆదివారం దర్శకుడు శ్రీరామ్ వేణు పుట్టిన రోజు సందర్భంగా "తమ్ముడు" మూవీ రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేశారు. జూలై 4న ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన ఓ స్పెషల్ వీడియో క్రియేటివ్ చేసి మేకర్స్ విడుదల చేశారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. తమ్ముడు" మూవీ రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ డిఫరెంట్ గా ప్లాన్ చేశారు మేకర్స్. ఈ చిత్రంలో నటించిన వివిధ భాషలకు చెందిన యాక్టర్స్ స్వసిక విజయన్, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, లయ, బేబి శ్రీరామ్ దీత్య ఒక్కొక్కరుగా డైరెక్టర్ శ్రీరామ్ వేణు దగ్గరకు వస్తారు. వీళ్లు తనకు బర్త్ డే విశెస్ చెప్పేందుకు వచ్చారని శ్రీరామ్ వేణు అనుకోగా...వాళ్లు మాత్రం "తమ్ముడు" సినిమా రిలీజ్ ఎప్పుడు ?, ప్రమోషన్ ఎప్పుడు బిగిన్ చేస్తారు ? అని అడుగుతారు. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ టాలీవుడ్ లోకి అడుగుపెడుతున్న లయ. '

తన పోస్టర్ కూడా రిలీజ్ చేయలేదు, రిలీజ్ డేట్ చెప్పడం లేదు' అని అడుగుతుంది. చివరలో బేబి శ్రీరామ్ దీత్య కూడా 'నేను థర్డ్ క్లాస్ లో ఉన్నప్పుడు మూవీ స్టార్ట్ చేశారు, ఇప్పుడు నేను ఫిఫ్త్ క్లాస్ చదువుతున్నా, మూవీ రిలీజ్ డేట్ ఎప్పుడు '? అని అడుగుతుంది. దీంతో డైరెక్టర్ శ్రీరామ్ వేణు వాళ్లకు ఏం చెప్పాలో తెలియక మీకు ఇన్ఫామ్ చేస్తానంటూ పంపిస్తారు. చివరలో నిర్మాత దిల్ రాజు, శిరీష్ శ్రీరామ్ వేణు కేక్ కట్ చేయడంతో పాటు జూలై 4న "తమ్ముడు" మూవీ రిలీజ్ అంటూ ప్రకటించారు.


# 13 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్

- తెలంగాణ జిల్లాల్లో వడగళ్ల వానలు పడే ఛాన్స్..
- ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ..!

హైదరాబాద్, మే 4( తెలంగాణలో రాగల నాలుగురోజులు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. పలు జిల్లాల్లో వడగండ్ల వానలు, మరికొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంటుందని తెలిపింది. ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వండగండ్ల వానలు కురుస్తాయని పేర్కొంది.

జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఉరుములు,

మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వచే అవకాశం ఉందని పేర్కొంది. దాంతో ఆయా జిల్లాలకు హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలెర్ట్‌ని జారీ చేసింది. అలాగే, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయంటూ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలో ఉరుములు, మెరుపులు వానలు కురుస్తాయని తెలిపింది.ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ని జారీ చేసింది ఐఎండీ హైదరాబాద్. అలాగే, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్



కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఈ నెల 6, 7 తేదీల్లో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నల్గొండ, వరంగల్ జిల్లాలతో పాటు సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు పడుతాయని వాతావరణశాఖ వివరించింది.

## కాజల్ చేతుల మీదుగా 'గోకులం సిగ్నేచర్ జూవెల్స్' ప్రారంభం



గోకులం సిగ్నేచర్ జువెల్స్ కొత్త షోరూమ్ ప్రారంభోత్సవం ఆదివారం వైభవంగా కూకట్‌పల్లిలోని నెక్సెస్ మాల్ సమీపంలో నూతన బ్రాంచ్‌ను అగ్ర కథానాయిక కాజల్ ప్రారంభించారు. తెనాలికి గర్వకారణమైన గోకులం సిగ్నేచర్ జువెల్స్ ఇప్పుడు హైదరాబాద్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇవ్వడం ఆనందంగా ఉందని నిర్వాహకులు పొత్తూరి సుబ్బా రావు, లలిత కుమారి, బాబురావు అన్నారు. భారతీయ మహిళల స్కిన్ టోన్‌కు తగ్గట్టుగాసిల్వర్‌లో సరికొత్త అధ్యాయానికి నాంది పలికారు. కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ, "గోకులం సిగ్నేచర్ జువెల్స్" షోరూమ్‌లో సిల్వర్ జ్యువలరీ, లాబ్ గ్రోన్ డైమండ్స్, వివాహా వేడుకలకు ప్రత్యేక కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి. ఇందులో డైమండ్ సెట్‌ను ధరించి చూసినప్పుడు చాలా బాగుంది' అని అన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ "కూకట్‌పల్లిలో షోరూమ్‌కు మంచి స్పందన లభిస్తుందని ఆశిస్తున్నాం, ఎన్నో సంవత్సరాల నుంచి ప్రజలు మమల్ని ఆదరిస్తున్నారు. ఇప్పుడు మొత్తం ట్రెండ్ మార్చాం. కస్టమర్లకు న్యూ మోడల్స్, నాణ్యత, మన్నికతో వెండి, వజ్ర ఆభరణాలు అందిస్తున్నాం. ఇక్కడ ప్రత్యేకత ఏంటంటే.. గాజులు, మంగళ సూత్రం, వివాహాది శుభకార్యాల కోసం ప్రత్యేక బ్రైడల్ విభాగాన్ని ఏర్పాటు చేశాం" అని అన్నారు.

## నిర్మాత 'తేనెటీగ రామారావు' ఇకలేరు



టాలీవుడ్ లో విషాదం చోటు చేసుకుంది. సీనియర్ నిర్మాత జవ్వాజి వెంకట రామారావు అలియాస్ తేనెటీగ రామారావు (68)( కన్నుమూశారు. రామారావు గత కొంతకాలంగా లివర్ సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. తెలుగు సినిమా థియేటర్‌లు రాజేంద్రప్రసాద్ తో 'తేనెటీగ', వంశీ దర్శకత్వంలో నరేష్ – వాణి విశ్వనాధ్ లతో 'ప్రేమ కో', శివకృష్ణతో 'బొబ్బిలివేట', 'బడి' వంటి స్ట్రెయిట్ సినిమాలతోపాటు... పలు డబ్బింగ్ చిత్రాలను అయన నిర్మించారు.

## వైభవ్ విషయంలో ఫ్యాన్స్ కాస్త ఓపికగా ఉండాలి

- టీమ్ఇండియాకు ఆడాలని తొందరపెట్టవద్దు
- మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్

వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్‌లో తాను ఆడిన మూడో మ్యాచ్‌లోనే సెంచరీ బాది అందరి దృష్టి తన వైపునకు తిప్పుకున్నాడు. ఇటీవల గుజరాత్?తో జరిగిన మ్యాచ్‌లో 35 బంతుల్లోనే శతకం బాది ఔరా అనిపించాడు. పర్ఫెక్ట్ టైమింగ్‌తో కూడిన బ్యాటింగ్, క్రీజులో అతడి కాన్ఫిడెంట్ చూసి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఈ క్రమంలోనే టీమ్ఇండియా సీనియర్ జట్టు ఎంపిక చేయడంలో వైభవ్ పేరును పరిశీలించాలని డిమాండ్లు వినిపించాయి.అయితే ఈ వ్యవహారంపై మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ స్పందించాడు. అతడి విషయంలో ఫ్యాన్స్ కాస్త ఓపికగా ఉండాలని అన్నాడు. అప్పుడే టీమ్ఇండియాకు ఆడాలని తొందరపెట్టవద్దని పేర్కొన్నాడు. ఇటీవల ఓ స్పోర్ట్స్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వైభవ్ కెరీర్‌పై గావస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అతడు టీమ్ఇండియాకు ఆడాలని కోరుకుంటున్నట్లు నెటిజన్లకు తన స్టైల్?లో అర్థం అయ్యేలా వివరించాడు. 'వైభవ్ విషయంలో మనమంతా కాస్త ఓపిగ్గా ఉండాలి.
ఏ క్రీడలోనైనా కొత్తగా వచ్చిన ప్లేయర్? గురించి ప్రత్యర్థులకు ఎక్కువగా తెలియదు. అందుకే అతడు మరో సీజన్ ఆడడం ముఖ్యం. అప్పుడే కాస్త గుర్తింపు లభిస్తుంది. ఇక ఓ సీజన్?లో రాణించిన ప్లేయర్లపై ప్రత్యర్థులు వచ్చే సీజన్?లో ప్రత్యేక దృష్టి పెడతారు. వాళ్ల ఆటపై అవగాహన వస్తుంది. ఈ క్రమంలోనే ఆయా ప్లేయర్లకు ఓ వ్యూహంతో బంతులేస్తారు"ఓ సీజన్?లో రాణించిన ఆటగాళ్లు, నెక్స్ట్ సీజన్?లో విఫలమవడానికి ఇదే కారణం. అందుకే వైభవ్ ఇంకో సీజన్ ఆడాలి. వచ్చే సీజన్‌లో దాదాపు అన్ని మ్యాచ్‌లు ఆడే అవకాశం కూడా అతడికి ఉంటుంది. ఈ మధ్యలో దేశవాళీ క్రికెట్‌లోనూ ఆడతాడు. అందుకే నెక్స్ట్ ఐపీఎల్ సీజన్ ముగిసేదాకా వేచి చూద్దాం' అని గావస్కర్ అన్నాడు.కాగా, ప్రస్తుత ఐపీఎల్?లో వైభవ్ ఇప్పటిదాకా నాలుగు మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 209.72 స్ట్రైక్ రేట్?తో 151 పరుగులు చేశాడు. ఇక గతేడాది జరిగిన మెగా వేలంలో వైభవ్?ను రాజస్థాన్ రాయల్స్ రూ.1.10 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ సీజన్?లోనే ఐపీఎల్?లో అరంగేట్రం చేసిన అతిపిన్న వయస్కుడిగా రికార్డ్ కొట్టాడు.

# కోల్'కథ'లో బిగ్ ట్విస్ట్.. పంజాబ్ పైపైకి..

- ఒక్క పరుగు తేడాతో రాజస్థాన్ మీద విజయం
- కేకేఆర్ బౌలర్లకు చుక్కలు చూపించిన పరాగ్
- చివరికి గెలిచిన కోల్‌కతా
- కోల్‌కతా ప్లే ఆఫ్స్ ఆశలు సజీవం



కోల్‌కతా, మే 4: డబుల్ హెడర్‌లో భాగంగా జరిగిన తొలి మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ రాజస్థాన్ రాయల్స్ మీద ఒకే ఒక్క పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన రహానే సేన నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 206 పరుగుల భారీ స్కోరు చేసింది. కేకేఆర్ ఇన్నింగ్స్‌లో రస్సెల్ (57బి) వీరవిహారం చేశాడు. చివర్లో రింకూ సింగ్ (19బి) నాటౌట్ కూడా బ్యాట్ ఝులిపించడంతో కేకేఆర్ ఈజీగా 200 పరుగుల మార్కును క్రాస్ చేసింది. రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ (95) మెరుపులు మెరిపించినా కానీ విజయం దక్కలేదు. పరాగ్ 18వ ఓవర్లో వెనుదిరగడంతో రాజస్థాన్ మ్యాచ్ మీద ఆశలు వదులుకుంది.

### టపాటపా..

207 పరుగుల భారీ లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ ఆరంభం నుంచి తడబడింది. ఓపెనర్లు జైస్వాల్ (34), సూర్యవన్షి (4) బ్యాట్ ఝులిపించలేకపోయారు. థర్డ్ డౌన్లో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ పరాగ్ బ్యాట్‌కు పని చెప్పడంతో రాజస్థాన్ ఆశలు చిగురించాయి. కానీ చివరికి పరాగ్ వెనుదిరగడంతో రాజస్థాన్‌కు ఓటమి తప్పలేదు.

### ఆరు బంతుల్లో ఆరు సిక్సర్లు

రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ విధ్వంసం సృష్టించాడు. మొయిన్ అలీ వేసిన 14వ ఓవర్లో 32 పరుగులు రాబట్టాడు. ఈ ఓవర్లో పరాగ్ 5 సిక్సర్లు బాదాడు. అలీ ఎటువైపు బంతిని వేసినా దానిని స్టాండ్స్ బయటకి పంపి కోల్‌కతా శిబిరంలో ఆందోళన రేకెత్తించాడు. ఇక తర్వాతి ఓవర్ వేసిన వరుణ్ చక్రవర్తి బౌలింవలో ఎదుర్కొన్న తొలి బంతినే సిక్స్‌గా మలిచాడు. దీంతో తాను ఎదుర్కొన్న ఆరు బంతులను వరుసగా సిక్సర్లు మలిచినట్టుంది. పరాగ్ సెంచరీ చేసి రాజస్థాన్‌ను గెలిపిస్తాడని అంతా అనుకున్నా కానీ అలా జరగలేదు. ఈ గెలుపతో కోల్‌కతా ప్లే ఆఫ్స ఆశలు సజీవంగా ఉన్నాయి.

### పంజాబ్ ఘన విజయం




అనంతరం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 37 పరుగుల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్‌పై విజయం సాధించింది. ధర్మశాల వేదికగా జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 236 పరుగుల భారీ స్కోరు సాధించింది. 237 పరుగుల లక్ష్యఛేదనతో బరిలోకి దిగిన లక్నో ఏ దశలోనూ స్కోరును చేజ్ చేసేలా కనిపించలేదు. వరుస విరామాల్లో వికెట్లు కోల్పోతూ ఓటమిని అంగీకరించింది. చివర్లో ఆయుష్ బదోని (74), సమద్ (45) బ్యాట్ ఝుళిపించడంతో ఆ మాత్రం స్కోరైనా చేయగల్గింది. లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 199 పరుగులు మాత్రమే చేసి విజయానికి 37 పరుగుల దూరంలో నిలిచింది. ఈ విజయంతో పంజాబ్ ప్లే ఆఫ్స్‌కు మరింత చేరువ కాగా.. ఈ ఓటమితో లక్నో ప్లే ఆఫ్స్ బెర్తును మరింత క్లిష్టం చేసుకుంది. నేడు ఢిల్లీ క్యాపిటల్స్‌తో సన్ రైజర్స్ హైదరాబాద్ తలపడనుంది. హైదరాబాద్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది.


### ఫైర్ అయిన పంజాబ్ బౌలర్లు

పంజాబ్ బౌలర్లు రెచ్చిపోయారు. లక్నో బ్యాటర్లు ఏ మాత్రం కుదురుకోనివ్వకుండా కట్టుదిట్టంగా బంతులేశారు. మరీ ముఖ్యంగా పంజాబ్ స్టుక్ బౌలర్ అర్షదీప్ సింగ్ లక్నో బ్యాటర్లను ముప్పు తిప్పలు పెట్టాడు. దీంతో లక్నో బ్యాటర్లు పరుగులు చేసేందుకు అపసోపాలు పడ్డారు. పంజాబ్ బౌలర్ల దెబ్బకు లక్నో జట్టు 100లోపే కీలకమైన ఐదు వికెట్లను కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. కానీ ఆ తర్వాత బదోనీ, సమద్ పోరాటంతో లక్నోకు గౌరవప్రద స్కోరు దక్కింది. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్ 3 వికెట్లు, ఒమర్జాయ్ 2 వికెట్లు, చాహల్, యన్సెన్ తలో వికెట్ తీసుకున్నారు. ప్రస్తుతం పంజాబ్ కింగ్స్ పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి చేరుకుంది.

# బౌలింగ్ వేస్తే రెండు వికెట్ రెండు ముక్కలైంది

14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ మాయాజాలాన్ని ప్రపంచం మొత్తం చూసి ఆశ్చర్యపోయింది. మొదటి బంతికి సిక్స్ అయినా లేదా 35 బంతుల్లో సెంచరీ అయినా వైభవ్ బ్యాటింగ్‌లో పూర్తిగా ఆధిపత్యం చెలాయించాడు. కానీ ఇప్పుడు వైభవ్ సూర్యవంశీ మరో టాలెంట్ వెలుగులోకి వచ్చింది. రాజస్థాన్ తరఫున బ్యాటింగ్‌లోనే కాకుండా బౌలింగ్‌లో కూడా సత్తా చాటగల సామర్థ్యం వైభవ్ సూర్యవంశీకి ఉంది. రాజస్థాన్ రాయల్స్ వైభవ్ బౌలింగ్ వేసిన వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో వైభవ్ సూర్యవంశీ స్పిన్ బౌలింగ్ చేస్తున్నట్లు కనిపించింది. నెట్స్‌లో బౌలింగ్ చేస్తున్నప్పుడు వైభవ్ సూర్యవంశీ తన స్పిన్‌తో మాయాజాలం చేశాడు. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నిజానికి ఆ వీడియోలో వైభవ్ సూర్యవంశీ తన బౌలింగ్‌తో బ్యాటర్‌ను తీవ్రంగా ఇబ్బందిపెట్టాడు. వైభవ్ ఆ బ్యాటర్‌ను ఔట్ చేశాడు. ఇక్కడివరకు అంతా బాగానే ఉంది కానీ వైభవ్ సూర్యవంశీ తన బంతితో వికెట్‌ను రెండు ముక్కలు చేశాడు. వైభవ్ సూర్యవంశీ లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. తన తొలి మ్యాచ్‌లోనే వైభవ్ శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టి ఖాతా తెరిచాడు. మొదటి మ్యాచ్‌లో తుఫాను శైలిని ప్రదర్శించిన అనంతరం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ నిజమైన భీకర రూపం కనిపించింది. ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ తన బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు.గుజరాత్ టైటాన్స్‌పై






కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసి వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో వైభవ్ 38 బంతుల్లో 101 పరుగులు చేశాడు. ఈ విధంగా వైభవ్ ఐపీఎల్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన భారత బ్యాటర్‌గా కూడా నిలిచాడు. ఈ విషయంలో వైభవ్ సూర్యవంశీ భారత ఆటగాడు యూసుఫ్ పఠాన్ రికార్డును బద్దలు కొట్టాడు. అయితే తన మూడో మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. ఖాతా తెరవకుండానే కేవలం 2 బంతుల్లోనే ఔటయ్యాడు.

# ఇంగ్లండ్ పర్యటనకు షమీ కష్టమే

**షమీ పేలవ ప్రదర్శనపై ఆకాశ్ చోప్రా ఆందోళన**

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పేసర్ మహమ్మద్ షమీ పేలవ ప్రదర్శనపై టీమిండియా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ సీజన్‌లో షమీ తీవ్రంగా నిరాశపర్చాడన్నాడు. షమీ వైఫల్యం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టులోని అతని స్థానంపై ప్రభావం చూపే అవకాశం ఉందని అభిప్రాయపడ్డాడు.ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో మహమ్మద్ షమీ దారుణంగా విఫలమయ్యాడు. 3 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసి 48 పరుగులు ఇచ్చాడు. దాంతో అతనికి మరో ఓవర్ ఇచ్చేందుకు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ భయపడ్డాడు. ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 38 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఓడించింది. రూ. 10 కోట్ల భారీ ధర పెట్టి షమీని కొనుగోలు చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు నిరాశే ఎదురైంది. అతని వైఫల్యం జట్టు విజయవకాశాలు దెబ్బతీసింది.ఇప్పటి వరకు ఆడిన 9 మ్యాచ్‌ల్లో షమీ 11.23 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే తీసాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక పరుగులు సమర్పించుకున్న తొలి భారత పేసర్‌గా చెత్త రికార్డ్‌ను మూటగట్టుకున్నాడు. మహమ్మద్ షమీ ప్రదర్శనపై ఓ ఛానెల్‌లో మాట్లాడిన ఆకాశ్ చోప్రా.. అతను ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లడం కష్టమేనని అభిప్రాయపడ్డాడు.'మహమ్మద్ షమీ ఐపీఎల్ ఫామ్ ఆందోళనకు గురి చేస్తోంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో షమీ లేకపోవడంతో బుమ్రా ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. ఆ సిరీస్‌లో షమీ ఉండి ఉంటే ఫలితం మరోలా ఉండేదని అంతా అనుకున్నారు. కానీ ప్రస్తుతం షమీ ఫామ్ చూస్తుంటే ఆందోళనగా ఉంది. షమీ బౌలింగ్‌లో పేస్ తగ్గింది. సరైన లెంగ్త్‌ల్లో బౌలింగ్ చేయడం లేదు. షమీ ప్రధాన బలమే పేస్. లైన్ అండ్ లెంగ్త్ బౌలింగ్. కానీ అతని బౌలింగ్‌లో నిలకడ లోపించింది. ఒకే ప్రదేశంలో బంతులు వేయలేకపోతున్నాడు.ఐపీఎల్ తర్వాత భారత జట్టు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. అక్కడ షమీ ఇలాంటి బౌలింగ్‌తో ఎలా రాణిస్తాడు? గాయం తర్వాత షమీ ఇలా బౌలింగ్ చేయడం తీవ్ర నిరాశకు గురి చేసింది. గాయం నుంచి కోలుకొని గతేడాదిగా ఆడుతున్నా.. అతను ఇంకా రిథమ్ అందుకోలేదు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో మెరుగైన ప్రదర్శన చేసినప్పటికీ.. ఐపీఎల్‌లో మాత్రం అంచనాలను అందుకోలేకపోయాడు. అతని ఐపీఎల్ ప్రదర్శన ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టులోని షమీ



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609